ఆంధ్రజ్యోతి
20
www.andhrajyothy.com
కామారెడ్డి



ఆదివారం 20 ఆగస్టు 2017

- జిల్లాలో ఎక్కడి సమస్యలు అక్కడే..
- అస్తవ్యస్తంగా డ్రైనేజీలు, ప్రధాన రహదారులు
- పట్టణంలో పడకేసిన పారిశుధ్యం
- మధ్యలోనే ఆగిపోయిన రోడ్ల విస్తరణ పనులు
- పట్టణంలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య
- పట్టణాభివృద్ధిపై దృష్టి సారించని పాలకవర్గం, ఉన్నత స్థాయి అధికారులు
- సమస్యలతో కొట్టు మిట్టాడుతున్న పుర ప్రజలు
- ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో విఫలం

గాడిలో పడని పాలన





జిల్లాలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయి. కొత్త జిల్లా ఏర్పాటై పది నెలలు కావస్తున్నా.. మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. ఇటు అధికారులు, అటు పాలకవర్గ సభ్యులు దృష్టి సారించకపోవడంతో జిల్లా కేంద్రం అభివృద్ధికి నోచుకోవడం లేదు. పాలన మొత్తం జిల్లా కేంద్రం అయిన కామారెడ్డి పట్టణం నుంచే సాగుతోంది. పట్టణ కేంద్రంలో బల్దియా పాలన పూర్తిగా మరుగున పడింది. పలు వివాదాలు, ఆరోపణలు, కౌన్సిలర్ల గ్రూపుల కుమ్ములాటలు, అక్రమ కట్టడాలు, టెండర్లు, కాంట్రాక్ట్‌ల పనులు, నిధుల దుర్వినియోగం లాంటి ఏదో ఒక విషయంలో రచ్చకెక్కుతున్న సంఘటనలు చాలా ఉన్నాయి.

8లో..

ముఖ్యమంత్రి కేసీఆర్

రైతుల పక్షపాతి



- రైతుల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నాం
- వరుణయాగం వల్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి
- ప్రతిపక్షాలపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

20

శిక్షణతోనే నైపుణ్యం

- శిక్షణతోనే మనసుకు ఒత్తిడి తగ్గి వృత్తిలో నైపుణ్యం పెరుగుతుంది
- ఆర్కే డిగ్రీ కళాశాలలో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో అధికారులకు శిక్షణ
- తెలంగాణ వ్యాప్తంగా తొమ్మిది వేల మందికి శిక్షణ
- ఈ-లెర్నింగ్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ సత్యనారాయణ



8

భారీ వర్షం

- జిల్లా వ్యాప్తంగా 12.8 మి.మీల వర్షపాతం నమోదు
- అత్యధికంగా గాంధారి మండలంలో 19.4 మి.మీ
- అత్యల్పంగా దోమకొండ, బీబీపేటలో 7.3 మి.మీ.
- గాంధారి మండలం లొంక తండా-గుజ్జుల్ తండాల మధ్య గల వాగులో యువకుడి గల్లంతు

జిల్లాలో శనివారం భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. అత్యధికంగా గాంధారి మండలంలో.. అత్యల్పంగా దోమకొండ, బీబీపేట మండలాల్లో వర్షపాతం నమోదయింది.



కామారెడ్డిలో జలమయమైన రోడ్డు

20

ఉద్యోగులు సకాలంలో బిల్లులు సమర్పించాలి

● బాన్సువాడ ఏటీవో సాయిబాబు

ప్రభుత్వ ఉద్యోగులు ప్రతీ నెల సకాలంలో తమకు సంబంధించిన బిల్లులను ఉపకోశాధికారి కార్యాలయంలో అందజేయాలి. బిల్లులు అందిన వెంటనే ఆడిట్ చేసి ఆర్థికశాఖ ఆదేశానుసారం బ్యాంకులకు పంపించడం జరుగుతుందని బాన్సువాడ ఏటీవో సాయిబాబు తెలిపారు. ఉద్యోగుల జీతభత్యాలన్నీ నేరుగా బ్యాంక్ ఖాతాల్లోనే జమ చేయబడుతాయని 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు.



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: బాన్సువాడ ఉప కోశాధికారి కార్యాలయ పరిధిలో ఏఏ మండలాలు ఉన్నాయి ?

ఏటీవో: బాన్సువాడ ఉప కోశాధికారి కార్యాలయ పరిధిలో నిజాంసాగర్, బీర్కూర్, పిట్లం, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: నిజాంసాగర్, బీర్కూర్, పిట్లం, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల్లో కలిపి మొత్తం ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఎంత మంది పింఛన్‌దారులున్నారు ?

ఏటీవో: నిజాంసాగర్, బీర్కూర్, పిట్లం, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాల్లో కలిపి మొత్తం 1,361 మంది ప్రభుత్వ ఉద్యోగులు వర్కింగ్‌లో, 750 మంది పింఛన్‌దారులున్నారు.

ఆంధ్రజ్యోతి: ఉద్యోగులకు, పింఛన్‌దారులకు బిల్లులను సకాలంలో మంజూరు చేస్తున్నారా ? డబ్బులు ఇస్తే గానీ ఉప కోశాధికారి కార్యాలయంలో పనులు జరగవనే ఆరోపణలు ఉన్నాయి ? దీనిపై మీ సమాధానం?

ఏటీవో: ఉద్యోగులకు, పింఛన్‌దారులకు సకాలంలోనే బిల్లులను మంజూరు చేసి బ్యాంక్‌లకు పంపించడం జరుగుతుంది. డబ్బులు ఇస్తే గానీ పనులు జరగవనే ఆరోపణలు అవాస్తవం. అందరి పనులు చేసి పెడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల రీయింబర్స్‌మెంట్ బిల్లులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి ? దీనిపై మీ సమాధానం ?

ఏటీవో: ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తమకు సంబంధించిన రీయింబర్స్‌మెంట్ బిల్లులను పూర్తి స్థాయిలో అందజేస్తే సకాలంలో మంజూరు చేస్తున్నాం. ఏవైన సర్టిఫికెట్లు, రశీదులు లేని పక్షంలో తిరిగి అందజేసిన తర్వాతే బిల్లులను మంజూరు చేయడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ఉద్యోగులు సమర్పించే ఐటీ రిటర్న్స్‌లో రశీదులపై విచారణ చేపడుతున్నారా ?

ఏటీవో: ఉద్యోగులకు ఐటీ రిటర్న్స్‌పై ముందస్తుగానే అవగాహన కల్పించాం. వారు సమర్పించే బిల్లుల్లో గల రశీదులను ఆడిటర్, ఎస్టీవో, ఏటీవో స్థాయిల్లో పరిశీలిస్తాం.

- బాన్సువాడ

మురుసిన రైతన్న

● పంట పొలాల్లో నిండిన వర్షపు నీరు



వర్షపు నీటితో కళకళలాడుతున్న పంటపొలాలు

బీర్కూర్: వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు దాటిపోతున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో బీర్కూర్, నసురుల్లాబాదు మండలాల్లో రైతులు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి భారీ వర్షం కురుస్తుంది. దీంతో బీర్కూర్, నసురుల్లాబాదు మండలంలోని పంట పొలాల్లో భారీగా వర్షపు నీరు చేరింది. వర్షం కురుస్తుండడంతో వరిపంటలు మురుస్తున్నాయి. కొన్ని రోజులుగా ఎండలు మండుతుండడంతో పంటలు ఎండిపోయేస్థాయికి వచ్చాయి. ఇదే సమయంలో శనివారం కురిసిన వర్షం పంటలకు ఊపిరిలను ఊదింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే భారీ వర్షం కురిసి నిజాంసాగర్ ప్రాజెక్టు, చెరువులు, కుంటలు, చెలిమెలు అన్ని నిండి జలకళను సంతరించుకోవాలని ప్రజలు, రైతులు వరుణదేవుడిని ప్రార్థిస్తున్నారు.

పేదోడి
సొంతింటి కల నెరవేరేనా?



❖ కళ్లల్లో వత్తులు వేసుకుని ఆశగా ఎదురుచూస్తున్న పేదలు

❖ ఇల్లు కట్టించే కంటే ఆర్థికసహాయం చేస్తే మేము కట్టుకుంటాం: లబ్ధిదారులు

బీర్కూర్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్లు లేని పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి మూడేళ్లు గడుస్తున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరుగా మారింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ కష్టాలన్నీ తీరిపోతాయని ఆశించిన పేదలకు తమ ఆశలు అడియాశలే అవుతున్నాయని పేదప్రజలు వాపోతున్నారు. మూడు సంవత్సరాలుగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం ఎదురుచూసి తమ కళ్లు కాయలు కాస్తున్నాయని లబ్ధిదారులు పేర్కొంటున్నారు. ఈ జన్మలో సొంతింటి తమ కల నేరవేరుతుందో లేదో అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం పథకం కోసం కోట్లాది రూపాయాల నిధులు కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ నియోజకవర్గానికి వేలాది ఇళ్లను మంజూరు చేసింది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం పేదోడి ఇళ్ల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం ఒక్క ఇంటి నిర్మాణానికి 5.04లక్షల రుపాయాలు అందిస్తామని, ఇళ్లు నిర్మించడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావాలని ప్రభుత్వం పలుమార్లు టెండర్లు నిర్వహించినా ఈ పనిలో లాభం లేకపోవడంతో కాంట్రాక్టర్లు ఎవ్వరు ముందుకు రాలేదు. దీంతో ఇళ్ల నిర్మాణ పనులు ఎక్కడ కూడా మొదలు కాకుండా పోయాయి.

బీర్కూర్ మండలంలో..

బీర్కూర్ మండలంలో ఏడు జీపీలు ఉన్నాయి. మొదటి విడతలో బీర్కూర్‌కు 50, బైరాపూర్‌కు 40 మొత్తం 90 డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయి. రెండో విడతలో బీర్కూర్‌కు 50, బైరాపూర్‌కు 15 కలిపి మొత్తం 65 ఇళ్లు మంజూరయ్యాయి. బైరాపూర్‌లో మాజీ జడ్పీటీసీ ద్రోణవల్లి సతీష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 40 ఇళ్ల నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేశారు. మరో నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇండ్లు అందించనున్నారు. మరో 15 ఇళ్ల నిర్మాణాలు చురుకుగా కొనసాగుతున్నాయి. ఇక బీర్కూర్‌లో రెండు విడతల్లో 100 ఇళ్లు మంజూరైనప్పటికీ ఇప్పటి వరకు పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

నసురుల్లాబాదు మండలంలో..

నసురుల్లాబాదు మండలం విషయానికి వస్తే మండలంలో మొత్తం 10 గ్రామపంచాయితీలు ఉన్నాయి. మొదటి విడతలో సంగెంకు 20, నెమ్లికి 25, నసురుల్లాబాద్‌కు 40, బొమ్మందేవుపల్లికి 40, దుర్కికి 40 కలిపి మొత్తం 165 ఇళ్లు మంజూరయ్యాయి. రెండో విడతలో మైలారానికి 50, అంకోల్‌కు 25, అన్నారానికి 40, తిమ్మాపూర్‌కు 30 కలిపి మొత్తం 145 ఇళ్లు మంజూరయ్యాయి. రెండు విడతల్లో ఒక్క చోట కూడా ఇప్పటి వరకు డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు.

రెండు మండలాల్లో 2వేల మందికి పైగా లబ్ధిదారులు..

బీర్కూర్, నసురుల్లాబాద్ మండలాల్లో 17 గ్రామపంచాయితీలు ఉన్నాయి. మొదటి , రెండో విడత కింద 465 డబుల్‌బెడ్‌రూం ఇళ్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మంజూరు చేయించారు. కానీ బైరాపూర్ గ్రామంలో మాత్రమే 40 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలిన గ్రామాల్లో ఒక్క ఇళ్లు కూడా ప్రారంభించిన దాఖాలాలు లేవు. రెండు మండలాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం సుమారు 2వేల మంది పైగా పేదలు తమ సొంతింటి కల సాకారం కోసం ఎదురుచూస్తున్నారు.

డబ్బులు ఇస్తేనే మేలు..

ప్రభుత్వం ఇళ్లు లేని పేదలకు పక్కా ఇళ్లు కట్టిస్తామని చెప్పినప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. దీంతో ఇళ్లు లేని పేదలు ఇళ్ల కోసం ఎదురు చూసి, చూసి విసిగి వేసారిపోతున్నారు. ప్రభుత్వం ఇళ్లు కట్టించే కంటే తమకే నేరుగా ఆడబ్బులు అందిస్తే తామే ఇళ్లు కట్టుకుంటామని ఇళ్లు లేని పేద ప్రజలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం స్థలాన్ని చూసి, దాన్ని ఎంపిక చేసి, టెండర్‌లు నిర్వహించి, కాంట్రాక్టర్ ముందుకు ఎప్పుడు వస్తాడో, తమ సొంతింటి కల సాకారం య్యేదెన్నడోనని పేద ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ కష్టాలను దృష్టిలో పెట్టుకుని తమకు ఇళ్లు కట్టించి ఇవ్వడం కంటే లబ్ధిదారులకు ఆర్థికసహాయాన్ని అందచేసి ఇళ్లు నిర్మించుకునే విధంగా సహకరిస్తే తమే ఇళ్లు నిర్మించుకుంటామని ఇళ్లలేని నిరుపేదలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



బీర్కూర్ మండలంలో పేదలు నివసిస్తున్న పూరి గుడిసెలు ఇవే..

ఆధ్యాత్మికం

ఏ సుగుణం వల్ల ఏది సిద్ధిస్తుంది?

భగవంతుడు ఇచ్చిన సుగుణాలవల్ల కొన్ని శక్తులు సిద్ధిస్తాయి. మనిషియొక్క సామర్థ్యం వల్ల అధికారం సిద్ధిస్తుంది. అలాగే జ్ఞానం చేత వైరాగ్యం, ధానం చేత కీర్తి, మర్యాద, వినయం ద్వారా సంపద లభిస్తాయి. ప్రియ ప లుకుల ద్వారా మంచి మిత్రులు, భక్తిద్వారా భగవంతుడి ఆశీస్సులు అందుతాయి. ప్రతి ఒక్కరూ ఈ సుగుణాలను తమలో ఉంచు కున్నప్పుడు సిద్ధిస్తాయని శాస్త్రం చెబుతోంది. తన జీవితంలో ప్రతి మనిషి వీటిని పొందడానికి అహర్నిశలు తాపత్రయంతో ఉండాలి.

-నిజామాబాద్ కల్చరల్

లీడర్ వాయిస్

ఉపాధి సిబ్బందికి పదోన్నతులు కల్పించాలి

బాన్సువాడ: జిల్లాలో ఉపాధి హామీ పథక సిబ్బందిని సీనియార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించి రెగ్యులరైజేషన్ చేపట్టాలి. జిల్లాలో సాంకేతిక సహాయకులకు కేటాయించిన గ్రామ పంచాయితీలను 8 నుంచి 3 గ్రామాలకు కుదించాలి. మూడు రోజుల కూలీల వేతనాల చెల్లింపును ఐదు రోజులకు పెంచాలి. జీతాల చెల్లింపులు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న చెల్లింపుల విధంగా చేపట్టాలి. ఏపీవో, ఈసీల పోస్టుల్లో 50 శాతం వెయిటేజీ కల్పించి, పదోన్నతులు కల్పించాలి. ఉపాధి సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.



- గాండ్ల గంగాధర్, జిల్లా సాంకేతిక సహాయకుల సంఘ ప్రధాన కార్యదర్శి

గులాబి రంగు పురుగును సమూలంగా నిర్మూలించుకోవాలి

● జిల్లా వ్యవసాయ అధికారి నాగేంద్రయ్య



మర్కల్‌లో పత్తి పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి నాగేంద్రయ్య

సదాశివనగర్ రూరల్: పత్తి పంటను ఆశించే గులాబి రంగు పురుగును మొదటి దశలోనే సమూలంగా నిర్మూలించుకుంటేనే రైతులు మంచి దిగుబడి పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి నాగేంద్రయ్య తెలిపారు. శనివారం మండలంలోని మర్కల్‌లో పత్తి పంటను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతులు పత్తి పంటలో నత్రజని అధికంగా వాడడం పురుగు మందులను విక్షనారహితంగా పిచుకారీ చేయడం వల్ల ఆర్థిక భారం ఎక్కువవడంతోపాటు చీడపీడలు అధికంగా ఆశిస్తాయన్నారు.పత్తి పంటలో గులాబి రంగు పురుగు తేలినప్పుడు వాటిని గుర్తించి సములంగా నాషనం చేయాలన్నారు.రైతులు ప్రభుత్వం అందించే వ్యవసాయ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లబ్ధిపొందాలన్నారు.ప్రభుత్వం అందించే బిందు సేద్యం, నూతన విధానాలను పాటించి ఆధునిక పద్ధతిలో వ్యవసాయాన్ని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి నజీముద్దీన్, సీఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

నేడు సంతాయిపేటకు దేవాదాయ శాఖ మంత్రి రాక

తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట గ్రామానికి ఆదివారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డిలు వస్తున్నట్లు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్గం సాయిరెడ్డి తెలిపారు. తాడ్వాయిలో ఆయన ఆదివారం మాట్లాడుతూ సంతాయిపేట శివారులోని భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించిన పూజలు నిర్వహిస్తారన్నారు.అనంతరం గ్రామంలో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని కోరారు.

తాండూర్‌కు..

నాగిరెడ్డిపేట్: మండలంలోని తాండూర్ గ్రామానికి ఆదివారం ఉదయం దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వస్తున్నట్లు జడ్పీటీసీ కాశీనారాయణ, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి తెలిపారు. తాండూర్‌లోని అతిపురతనమైన త్రీ లింగేశ్వరాలయాన్ని సందర్శించనున్నట్లు తెలిపారు.

కన్న తల్లిని కడతేర్చిన తనయుడు

దోమకొండ: బీబీపేట మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో కొడుకు కన్న తల్లిని హత్య చేయడం గ్రామంలో కలకలం రేగింది. సీఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన కేల్గూరి బాల్‌రెడ్డి (38) శుక్రవారం రాత్రి తాగి ఇంటికి వచ్చి తల్లి ఎల్లవ్వ(70)ని బలమైన ఆయుధంతో కొట్టి చంపాడని తెలిపారు. బాల్‌రెడ్డి తాగుడుకు బానిసై తరచూ ఇంట్లో వారితో గొడవ పడుతుండే వాడని ఇతని గొడవ భరించలేక భార్య బాల్‌లక్ష్మీ, కూతుర్లు పవిత్ర, యోగేశ్వరిలతో కలిసి కొంతకాలం క్రితం వారి పుట్టింటికి వెళ్లిందన్నారు. ప్రస్తుతం ఇంట్లో తల్లి కొడుకులు ఇద్దరే ఉంటున్నారని అన్నారు.



ఎల్లవ్వ మృతదేహం

శుక్రవారం రాత్రి తాగి వచ్చిన బాల్‌రెడ్డి, తల్లితో గొడవ పడి బలమైన ఆయుధంతో దాడి చేయడంతో ఎల్లవ్వ మృతి చెందినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని కామారెడ్డి డీఎస్పీ ప్రసన్నరాణి పరిశీలించారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

పిట్లం : మండలంలోని కంభాపూర్ గ్రామంలో శనివారం ఉదయం ఆర్థిక ఇబ్బందులు తాళలేక సాకలి సాయిలు(30) ఆత్మహత్య చేసుకున్నాడు.వివరాలు ఇలా ఉన్నాయి. చాకలి సాయిలు తండ్రి లక్ష్మయ్య అనే యువకుడు మద్యానికి భానిసై ఆర్థిక ఇబ్బందులతో శనివారం ఉదయం ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో దూలానికి ఉరేసుకుని మృతి చెందాడని, సాయిలుకు ఒక కూతురు, కుమారుడు ఉన్నాడు. సాయిలు భార్య భూమవ్వ ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ రాజలింగం పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మహిళ హత్య కేసులో ఒకరి అరెస్టు

నాగిరెడ్డిపేట: మండలంలోని మాటూర్ గ్రామానికి చెందిన పడమటి లక్ష్మీ (30) హత్య చేసి చంపిన నిందితుడు ఇమ్మడి పౌల్ అలియాస్ బేగరి పౌల్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎల్లారెడ్డి సీఐ సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాటూరు గ్రామానికి చెందిన పడమటి లక్ష్మీ ఈ నెల 6న అనుమాస్పదంగా మృతి చెందింది. నాలుగు రోజుల అనంతరం ఈ విషయం బయటకు రావడంతో ఈ నెల 10న శవం పుర్తిగా కుల్లిపోయి ఉండడంతో అపట్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసును పూర్తిగా పరిశీలించగా ఇది హత్యగా తేలడంతో నేరస్తున్ని గాలించి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. మృతురాలు లక్ష్మీని మెడ వద్ద గొడ్డలితో నరికి హత్య చేశాడని తెలిపారు. లక్ష్మీతో ఈ నేరస్తుడికి గత కొంత కాలంగా వివాహేతర సంబందం ఉందని, ఇద్దరి మధ్య గొడవలు రావడంతో ఆమెను హత్య చేసినట్లు సీఐ తెలిపారు. పౌల్‌ను శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాగిరెడ్డిపేట ఎస్సై పుర్వేశ్వర్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



హత్య కేసు వివరాలను వెళ్లడిస్తున్న సీఐ సుధాకర్

అడవి పందుల దాడిలో


మొక్కజొన్న పంట ధ్వంసం

తాడ్వాయి: మండలంలోని ఎర్రాపహాడ్, దేమికలాన్, కన్కల్, తాడ్వాయి, నందివాడ గ్రామాల్లో అడవి పందుల దాడిలో 20 ఎకరాల మొక్కజొన్న పంట ధ్వంసమైనట్లు గ్రామస్థులు తెలిపారు. శుక్రవారం రాత్రి అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట పూర్తిగా నాశనమైందన్నారు.ఒక్కో ఎకరానికి రూ.15వేల నుంచి రూ.20వేల వరకు పెట్టుబడులు పెట్టామని, ఒక్క సారిగా అడవి పందులు దాడి చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఏనుగు దామోదర్‌రెడ్డి, కందడి రాజిరెడ్డి, రాజయ్యలు తెలిపారు. అధికారులు స్పందించి నష్టపోయిన పంటలను గుర్తించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.పందుల దాడిలో రూ.6 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందని వారు తెలిపారు.



ధ్వంసమైన మొక్కజొన్న పంట

••• ప్రాజెక్టుల సమాచారం •••



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,054.90	90.31	9.214	0	50
నిజాంసాగర్	1,405.00	1,380.10	17.5	1.310	0	0



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ.	30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ.	29,900
వెండి	10 గ్రాములకు	రూ.	425



సినిమా గైడ్ కామారెడ్డి

ప్రియా70 ఎంఎం	..	నేనే రాజు నేనే మంత్రి
ప్రియా 35 ఎంఎం	..	ఫిదా
శాంతి	..	లై
దర్శన్	..	జయ జానకి నాయక

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న దృశ్యం

మద్నూర్ : మండలంలోని మెనూర్ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అధికారులు దుస్తులను పంపిణీ చేసింది. గత రెండు సం.లుగా విద్యార్థులకు దుస్తులు రాకపోవడంతో 'మోడల్ పాఠశాలలో విద్యార్థలకు అందని దుస్తులు' అనే శీర్షికన ఈ నెల 2న కథనం రావడంతో ప్రభుత్వం స్పందించి దుస్తులను పంపిణీ చేశారు. శనివారం పాఠశాలలోని 250మంది విద్యార్థులకు ఒక్కరికి రెండు జతల చొప్పున దుస్తులను పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్, ఛైర్మెన్ చాట్ల గోపాల్‌లు విద్యార్థులకు అందజేశారు. ఆదర్శపాఠశాలలో గత యేడాది 130మంది విద్యార్థులకు ప్రభుత్వం దుస్తులను పంపిణీ చేసినప్పటి అవి వారికి అందకుండా పోవడంతో ఆంధ్రజ్యోతి వివరాలతో కథనం ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు గత ఏడాది దుస్తులను ఈ యేడాది పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

టీకా కేంద్రాలను సందర్శించిన డీఎంహెచ్‌వో

రాజంపేట: మండలంలోని తట్టు రూబెల్లా టీకా కేంద్రాలను డీఎంఅండ్ హెచ్‌వో మధుశ్రీ శనివారం సందర్శించి పొందుర్తి ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీకాను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల విద్యార్థులకు ప్రతి ఒక్కరు టీకా తప్పకుండా వేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ఉదయం ఆహారం తీసుకున్న తర్వాతే టీకా వేయాలని పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఓ ప్రైవేటు పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థిని పరామర్శించించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రాజంపేట వైద్యాధికారి ఇద్రిష్‌ఘోరి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దోమకొండలో..

దోమకొండ: 15 సంవత్సరాలలోపు పిల్లలందరికి రుబెల్లా వ్యాక్సినేషన్ చేయాలని డీఎంహెచ్‌వో మధుశ్రీ అన్నారు. శనివారం దోమకొండ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు, సీతారాంపూర్ గ్రామ శివారులో గల కస్తూర్బా పాఠశాలలను పరిశీలించారు.

సీపీఎస్ రద్దు కోసం

1న ట్రెజరరీ ఉద్యోగుల సామూహిక సెలవు

కామారెడ్డిటౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని సెప్టెంబర్ 1వ తేదీన ట్రెజరరీ ఉద్యోగులు సామూహిక సెలవుతో నిరసన తెలుపుతున్నట్లు జిల్లా ట్రేజరరీ ఉద్యోగులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరరీ అధికారి రవికుమార్‌కు తాము సెప్టెంబర్ 1న సామూహికంగా సెలవు పెడుతున్నట్లు సెలవు పత్రాలను అందజేశారు. ఆరోజున సీపీఎస్ ఉద్యోగులంతా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డి రూరల్ : కామారెడ్డిలో కొత్తగా ఏర్పాటు చేసిన అర్బన్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేకాధికారి శ్రీనివాస్ తెలిపారు. 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల బడి బయటి పిల్లల కోసం మాత్రమే ఈ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక్కడ 60 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మరిన్ని వివరాలకు 9000358225, 9959529820 నెంబర్లను సంప్రదించవచ్చన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

రోడ్డు పక్కన చెట్లు నాటారు.. వెడల్పులో తొలగించారు

జర దేఖో!!



రెడ్డిపేట్ సమీపంలో రోడ్డుకు దగ్గరగా ఏపుగా చెట్లు



రోడ్డు వెడల్పు జరుగుతున్న దృశ్యం

రామారెడ్డి: రాష్ట్ర ప్రభుత్వం వన సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తూ వాటి రక్షణకు చర్యలు చేపడుతుంది. దీఇనని ప్రతి ఒక్కరు తమ కర్తవ్యంగా భావించి వన సంపదను కాపడుతూ పెంచి పోషించాల్సిన అవశ్యతక ఎంతో ఉందని గుర్తించి హరితహారంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా అనేక మొక్కలు నాటించే కార్యక్రమం చేస్తున్నారు. వృక్ష సంపదా అన్న మాట దేవుడెరుగు గాని నాటిన మొక్కలు ఏనుకోని ఎదిగే సమయంలోనే రోడ్డు వెడల్పు పనులకు నెలమట్టమవుతున్నాయి. దీనికి కారణం అధికారుల నిర్లక్ష్యమా, అవగాహన లోపమా తెలియడం లేదు. ఎలా అంటే రాష్ట్ర ముఖ్యమంత్రి మండల కేంద్రం రోడ్లన్ని డబుల్ రోడ్లు చేస్తామని పదే పదే చెప్పినా అధికారులు మాత్రం రోడ్డుకు ఇరువైపులా కనీస దూరం పాటించి చెట్లు ఎక్కడ నాటించలేదు. గత మొదటి, రెండో విడత హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు ఏపుగా పెరిగాయి. అలాంటి చెట్లు రోడ్డు వెడల్పులో తుడిచిపెట్టుకుపోతున్నాయి. ప్రభుత్వం ఎన్నో లక్షలు ఖర్చుపెట్టి హరితహారంలో చెట్లు నాటించి వేసవిలో ఎండిపోకుండా చెట్లకు ట్యాంకర్ల ద్వారా నీరు పోసి చెట్లను పెంచితే అలా పెరిగిన చెట్లు రెండు సంవత్సరాల్లో మంచిగా ఎదిగాయి. అలాంటి చెట్లు ఇప్పుడు రోడ్డు వెడల్పుతో తొలగించడం జరుగుతుంది. అధికారులు మాత్రం చెట్లు నాటించామా అయిపోయిందని మాత్రమే చూస్తున్నారు కానిరోడ్డుకు ఇరువైపులా చెట్లు ఎంత దూరంలో నాటాలి, భవిష్యత్తులో చెట్లు కొట్టివేయకుండా ఉండడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అవగాహన లేక భవిష్యత్తులో రోడ్డు వెడల్పు అయితే చెట్లు నరికివేయబడతాయని కూడా అలోచించకుండా ఎక్కడ పడితే అక్కడ మొక్కలు నాటించారు. ఒక్కోక్క చోట తారురోడ్డు పక్కనే నాటించారు, మరి కొన్ని చోట్ల రోడ్డుకు మీటరు దూరం కూడా లేకుండా మొక్కలు నాటడం కనబడుతుంది. రోడ్డుకు ఇరువైపులా చెట్లు నాటే ముందు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని ప్రణాళికలు తయారుచేసి మొక్కలు నాటితే ఈ రోజు వేల చెట్లు నాశనం అయ్యేవి కావు, అంతలా పెరిగిన చెట్లు తొలగించబడేవి కావు. ఇలాంటి పనుల వల్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగంతో పాటు వాటి ఫలితం కూడా కనిపించడం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఓ ప్రణాళిక ప్రకారం రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు



సిద్ధరామేశ్వర ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కామారెడ్డి కల్చరల్: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హనుమాన్, వెంకటేశ్వర స్వామి ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శ్రావణమాసంలో చివరి శనివారం కావడంతో భక్తులు ఉదయం నుంచే హనుమాన్ ఆలయాలకు అధిక సంఖ్యలో చేరుకొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని పంచముఖీ హనుమాన్, పెద్ద బజార్ హనుమాన్ ఆలయం, వివేకానంద, శ్రీరాంనగర్, ఎన్‌జీవోఎస్, అశోక్ నగర్ కాలనీలోని, హౌసింగ్ బోర్డు కాలనీల్లోని హనుమాన్ ఆలయాలకు భక్తులు చేరుకొని స్వామి వారికి అభిషేకలు, అర్చనలు, హారతి వంటి పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఆలయాలకు వచ్చే భక్తులకు కావాల్సిన సౌకర్యాలను ఆలయాల కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు. దీంతో భక్తుల తాకిడితో ఆలయాలన్ని కిటకిటలాడాయి.

లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో..

మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో శనివారం శ్రావణమాస చివరి శనివారం సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి అభిషేకాలు, అర్చనలు, హారతి, వంటి పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అలాగే ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటల పొలలు, పిల్లలు జల్లలు సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలన్ని భక్తులు వేడుకున్నారు. అనంతరం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సిబ్బంది అన్ని రకాల ఏర్పాట్లు చేశారు.

సిద్ధరామేశ్వర ఆలయంలో..

భిక్కనూరు: మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసీల్లుతున్న సిద్ధరామేశ్వర ఆలయంలో శ్రావణమాస ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. శ్రావణమాస చివరి శనివారం కావడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఈ సందర్భంగా స్వామివారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాల వితరణ చేశారు. శ్రావణమాస చివరి శనివారం కావడంతో ఆలయంలో పెద్ద ఎత్తున సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్దఎత్తున వనభోజనాలు చేశారు.

సాముహిక సెలవు కార్యక్రమానికి పీఆర్‌టీయూ పూర్తి మద్దతు

- పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి

భిక్కనూరు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తలపెట్టిన సాముహిక సెలవు కార్యక్రమానికి పీఆర్‌టీయూ జిల్లా శాఖ పూర్తి మద్దతు ఇవ్వడం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు భిక్కనూరులో విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి వృద్ధాప్యంలో ప్రశాంత జీవనం గడపాలంటే పెన్షన్ చాలా అవసరమని అన్నారు. 2004లో ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న నిర్వహించే సాముహిక సెలవు, ధర్నాలో జిల్లా, మండల పీఆర్‌టీయూ కార్యవర్గసభ్యులు, హెచ్‌ఎంలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు సిద్దిరాంరెడ్డి, ప్రతినిధులు నర్సింహారెడ్డి, గరిధర్, బాపురెడ్డి, బాలాచారి, మధుసూదన్‌రెడ్డి, బిల్యా, హన్మంత్‌రెడ్డి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

కురిసిన భారీ వర్షం... నేలకొరిగిన మొక్కజొన్న పంట



అడ్లూర్‌లో వర్షానికి నేలకొరిగిన మొక్కజొన్న పంట

కామారెడ్డి రూరల్ : గత నెల రోజులుగా కనీసం చుక్క చినుకైనా కురవకుండా ముఖం చాటేసిన వరుణుడు శనివారం ఉదయం నుంచి ఒక్కసారిగా భారీ వర్షాన్ని కురిపించాడు. దీంతో ఎండుతున్న వరి పంటలకు జీవగంజి పోసినట్లు కాగా, జుట్టు వేస్తున్న మొక్కజొన్న పంటలు భారీ వర్షానికి కొన్ని చోట్ల నేలకొరిగాయి. కాగా వరి పంటలు వేసిన రైతుల గుండెల్లో ఈ వర్షం సంతోషాన్ని నింపింది. అయితే మొక్కజొన్న పంట వేసి కొంత మంది రైతుల్లో మాత్రం ఒకింత బాధనే మిగిల్చింది. ఇన్ని రోజులుగా చిన్నపాటి వర్షమైనా కురవకపోతుందా, తాము వేసుకున్న మొక్కజొన్న పంట చేతికి అందకుండా పోతుందా అని వర్షాల కోసం ఎదురు చూసిన రైతన్న ఆశలపై ఈ భారీ వర్షం నీళ్లు పోసినట్లయింది. కామారెడ్డి మండలంలో పూర్తిగా ఎర్ర నేలలు ఉండడంతో ఈ నేలలకు కొద్దిపాటిగా వర్షం పడితే చాలు పంటలు నవ్వుతాయి. అదే కొద్దిగా వర్షాలు ఆలస్యమైతే మాత్రం ఎండుముఖం పడతాయి. భూమి పైపైనే పంట వేర్లు ఉండడంతో ఒక్కసారిగా కురిసిన వర్షానికి నీరు ఎక్కువై మొక్కజొన్న పంట నేలకొరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కింద పడిన పంట ఇక పైకి లేవదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఇంటర్వ్యూ

రామారెడ్డిలో 7,875 గొర్రెల పంపిణీ



రమేష్, పశువైద్యాధికారి, రామారెడ్డి

ఆంధ్రజ్యోతి: మండలంలో గొర్రెలు, మేకలు ఎన్ని ఉన్నాయి?

పశువైద్యాధికారి: మండలంలో 32వేల గొర్రెలు, మేకలు, సబ్సిడీ కింద 7875 గొర్రెలు, మేకలు పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి: రైతులకు సబ్సిడీపై గడ్డి విత్తనాలు అందుబాటులో ఉన్నాయా?

పశువైద్యాధికారి: రైతులకు 75శాతం సబ్సిడీపై గడ్డి విత్తనాలను పంపిణీ చేశాం. 5 కిలోల బస్తా రూ.50 ఇవ్వడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: మండలంలో గొల్లకుర్మ సంఘాలు ఎన్ని ఉన్నాయి?

పశువైద్యాధికారి: మండలంలో 10 గ్రామ పంచాయతీలకు 11 గొల్లకుర్మ సంఘాలున్నాయి.

ఆంధ్రజ్యోతి: మండలంలోని గ్రామాల్లో గొర్రెల, మేకల కాపర్లకు ఎలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు?

పశువైద్యాధికారి: మండలంలోని గ్రామాల్లో గొర్రెల, మేకల కాపర్లకు సీజనల్ వ్యాధులైన గుండె జబ్బు,గాలికుంటు, వాపు వ్యాధులు సోకకుండా పోచ్చమ్మ టీకాలు వేస్తూ నట్టల నివారణ మందులు పంపిణీ చేశాం.త్వరలో పీపీఆర్ టీకాలు వేయిస్తాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఇప్పటివరకు ఎంత మంది సబ్సిడీపై ఎన్ని గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారు?

పశువైద్యాధికారి: మండలంలో ఇప్పటి వరకు సబ్సిడీపై 380 యూనిట్లకు గాను 375 యూనిట్లు పంపిణీ చేశాం.

లెన్స్ స్టోరీ

కంపుకొడుతున్న వీధులు..



మండల కేంద్రంలోని రథల గైని సమీపంలోని రామాలయం వెల్లే దారిలో రోడ్డు పక్కనే చెత్తదారం నిండిపోయింది. దీంతో రోడ్డు వెంబడి నడవాలంటే ఇబ్బందిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చిన్న పాటి వర్షాలకు దోమలు, ఈగలు విజృభించేస్తున్నాయని,వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- రామారెడ్డి

నేడు జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సమావేశం

లింగంపేట : లింగంపేట మండల కేంద్రంలోని జీఎన్ఆర్ గార్డన్‌లో ఆదివారం రెడ్డీసంక్షేమ సంఘం జిల్లా సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు లింగంపేట మండల సంఘం ప్రధానకార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు ఏనుగు సంతోశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డిలతో పాటు ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సుభాశ్‌రెడ్డి, బీజేపీ నాయకుడు మర్రి రాంరెడ్డిలు వస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశానికి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు హాజరుకావాలని ఆయన కోరారు.

మేకలతో పరేషాన్...!

- వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం
- వాటికి మేతగా మారిన హరితహారం మొక్కలు

నాగిరెడ్డి పేట: మండల కేంద్రంలో సంచరిస్తున్న మేకలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మండల కేంద్రంలోని హైదరాబాద్, బోధన్ ప్రధాన రహదారి గుండా ప్రతీ నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. మండల కేంద్రంలోని మేకలు గుంపులు గుంపులుగా ప్రధాన రహదారి పై వాహనాల రాకపోకలకు అడ్డంగా పడుకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలకు మేకలు స్పీడ్ బ్రేకర్లుగా మారి ప్రతినిత్యం తీవ్ర అంతరాయాన్ని కల్పిస్తున్నారు. రహదారిపై మేకల సంచారంతో రోడ్డు ప్రమాదాలు సైతం చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి.వాహనదారులు ఏమాత్రం అశ్రద్ధవహించిన మేకలు ప్రమాదాలకు గురైతే మేకల యాజమానులు అట్టి వాహనాలను అపి జరిమానాలు తీసుకొని వాహనాలను వదిలేస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. అంతే కాకుండా ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లోను, ప్రైవేటు సంస్థల ఆవరణల్లో, ఇళ్ల వద్ద నాటిన మొక్కలను అందదిన కాడికి మేకలు మేస్తుండడంతో మొక్కలు కనుమరుగవుతున్నాయి. గత సంవత్సరం గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణ వద్ద, ఎంపీడీవో కార్యాలయం వద్ద హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను ఈ మేకలను పూర్తిగా మెశాయి. దీంతో ఎంపీడీవో కార్యాలయం వద్ద తిరిగి మొక్కలను అధికారులు నాటారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నాటిన హరితహారం మొక్కలకు భద్రత కోసం చుట్టు ముల్లకంచె వేసినప్పటికి ఫలితం లేకుండాపోయింది. నాటిన మొక్కలన్నింటిని మేకలు మేసేయడంతో ప్రస్తుతం అది ఖాళీ ప్రదేశంగా దర్శనమిస్తున్నారు.దీంతో ప్రస్తుతం హరితహారంలో భాగంగా తిరిగి మొక్కలు నాటేందుకు గుంతలు తీశారు. ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద నాటిన మొక్కలను ప్రతి నిత్యం మేకలు మేస్తుండడంతో మొక్కలు ఎదగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేకల యాజమానులు మేకలను వారి అదుపులో ఉంచుకొని అటవీ ప్రాంతంలో మేపుకోవాలని అధికారులు, ప్రజలు సూచిస్తున్నారు.లేదంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



ప్రధాన రహదారిపై మేకలు



హరిత హారంలో నాటిన మొక్కను మేస్తున్న మేక

ఇంటర్వ్యూ

భూముల రికార్డుల సవరణ జరుపుతున్నాం



మహ్మద్ నవాజ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్

ఆంధ్రజ్యోతి: మండలంలో భూ రికార్డుల సవరణ నిర్వహిస్తున్నారా?

ఆర్ఐ: మండలంలో రైతుల భూములకు సంబంధించిన రికార్డుల సవరణ జరుపుతున్నాం. ఇంటింటికి తిరుగుతూ రైతుల పాసుపుస్తకాలను పరిశీలించి వాటిలో సరణలు జరుపుతున్నాం.

ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం ఎన్ని పాసుపుస్తకాల ఖాతాలు ఉన్నాయి?

ఆర్ఐ: మండలంలో 8,895 పాసుపుస్తకాల ఖాతాలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎన్ని గ్రామాల్లో రికార్డుల సవరణ పూర్తయింది?

ఆర్ఐ: మండలంలో రెండు గ్రూపుల ద్వారా సవరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మండలంలో ప్రస్తుతం మాటూర్, అచ్చేపల్లి, ఎర్రారం, ధర్మారెడ్డి, అక్కంపల్లి, పోచారం గ్రామాల్లో సరవణ కార్యక్రమాలు జరుగుతుండగా మాటూర్‌లో సవరణ పూర్తయింది.

ఆంధ్రజ్యోతి: డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం స్థలం కేటాయించారా?

ఆర్ఐ: మండలంలోని నాగిరెడ్డిపేట, పోచారం గ్రామాలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి.ఈ రెండు గ్రామాల్లో స్థలాన్ని ఎంపిక చేసి డబుల్ బెడ్‌రూమ్ కోసం కేటాయించాం.

లెన్స్ స్టోరీ

స్త్రీ శక్తి భవనం పారంభమెప్పుడో ?



మండల కేంద్రానికి స్త్రీ శక్తి భవనం మంజూరై నిర్మాణం పూర్తయినా దీనిని ఇప్పటి వరకు ప్రారంభించడం లేదు. 32 లక్షల రూపాయలతో భవనం మంజూరు కాగా దీనిని ఆరు నెలల క్రితమే నిర్మానం పూర్తయింది. ప్రారంభానికి నోచుకోకపోవడంతో ఇది వృథాగా ఉంటుంది. వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు తగు చర్యలు తీసుకొని భవనాన్ని వెంటనే ప్రారంభించాలని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు.

- నాగిరెడ్డిపేట

పాఠశాల మైదానాలను హరితవనంలా చేయాలి

- కలెక్టర్ సత్యనారాయణ



ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటుతున్న కలెక్టర్

సదాశివనగర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల మైదానాలను హరితవనాలుగా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. గతంలో నాటిన హరితవనం మొక్కలు మంచిగా ఎగుతున్నందున పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ ఇళ్ల వద్ద ప్రతీ ఒక్కరు రెండు మొక్కలు నాటి సంరక్షిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నందున హరితహారంలో నాటిన మొక్కలను ప్రతీ ఒక్కరు బాధ్యతగా చేపట్టి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ అమిన్‌సింగ్, ఎంఈవో యోసఫ్, ప్రిన్సిపాల్ భానుమతి, ఎస్ఎంసీ ఛైర్మన్ కమలాకర్‌రావు, ఉపాధ్యాయులు రాజశేఖర్, లింగమూర్తి, దశరతం, చిత్ర, నిరజ, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



పొల్కంపేటలో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి సాయిరమేష్

లింగంపేట : మండలంలోని భవానీపేట, పొల్కంపేటలలో శనివారం వ్యవసాయ అధికారి సాయిరమేష్ వరిపంటలను పరిశీలించారు. ఆకుమడత తెగులు, టకాకి తెగులు సోకినట్లు ఆయన తెలిపారు. నివారణకు కార్బోఫూరాన్ 3జీగ్రాన్యూలస్ ఎకరాకు 10కేజీలు, క్లోరీఫైరీఫస్, లామ్డా250ఎంఎల్ ఎకరాకు ఉపయోగించాలని ఆయన సూచించారు.

నూతన విద్యార్థులకు ఘన స్వాగతం

సదాశివనగర్ రూరల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అజ్మల్‌ఖాన్ మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం కళాశాలలో చేరి విద్యార్థిని విద్యార్థులకు సోదరభావంతో కలిసిమెలిసి ఉండి మంచి విద్యాను నేర్చుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానం పొందాలంటే ఇంటర్మీడియట్‌లో ప్రత్యేకత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామరాజు, ప్రవీణ్‌రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫ్రెషర్స్ డే సందర్భంగా నృత్యం చేస్తున్న విద్యార్థినులు

'గురుకులాల సమస్యలను పరిష్కరించాలి'

కామారెడ్డిటౌన్: రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలు సమస్యలకు నిలయాలుగా మారాయని ప్రభుత్వం తక్షణమే పాఠశాల్లోని సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సీఎం కేసీఆర్ అట్టహసంగా రాష్ట్రంలో గురుకులాలను ప్రారంభించారని, ప్రస్తుతం అవన్నీ సమస్యల్లో ఉన్నాయన్నారు. అద్దేభవనాలు, సరిపడా గదులు లేకా, మరుగుదోడ్లు, మూత్రశాలలు లేక, ఇలా ఇబ్బందుల్లో విద్యార్థులు చదువులను వెల్లడిస్తున్నారని తెలిపారు. అయినా విద్యాశాఖ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేని పక్షంలో ఆందోళనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్‌నాయక్, రవికుమార్, ప్రకాష్‌నాయక్ తదితరులున్నారు.

గౌడ కులస్తులకు గిరకతాళ్ల మొక్కల పంపిణీ

నాగిరెడ్డి పేట: మండలంలోని గౌడ కులస్థులకు ఆదివారం ఎల్లారెడ్డి ఎక్సైజ్ శాఖ అధికారులు గిరకతాళ్ల మొక్కలను పంపిణీ చేశారు.హరితహారం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గౌడ కులస్తులకు 400ల మొక్కలను పంపిణీ చేశారు. పంపిణీ చేసిన మొక్కలను గౌడ కులస్తులు తమ భూముల్లో నాటి వాటిని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ స్వామి, ఎస్సై సృజన, మండల గౌడ సంఘం అధ్యక్షుడు విఠల్‌గౌడ్, సంతోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సూక్తి

మనిషి
ఔన్నత్యానికి
కొలబద్ద మేధస్సు
కాదు హృదయం

- మదర్ థెరిసా

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియంన ▸ ....
2. రకొత ▸ ....
3. రంశిబి ▸ ....
4. కివాలి ▸ ....

టంగ్ ట్విస్టర్స్

1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Two tiny tigers take two taxis to town.

ఔనా!

ఆస్ట్రేలియాలో 10 వేల బీచ్‌లు ఉన్నాయి. రోజుకో బీచ్‌ను సందర్శించినా 27 ఏళ్లు పడుతుంది.





ఎవరైనా పిల్లలు బాగా హుషారుగా ఉంటే అబ్బో ఈ అబ్బాయికి తెలివి అంతా ఇంతా కాదు అని అంటుంటారు. మరి నిజంగా తెలివిని పరీక్షించాలంటే? ఓ వ్యక్తిని మేధావిగా గుర్తించాలంటే? అవి తెలుసుకోవడానికే ఓ పరీక్ష ఉంది.. అదే - 'ఐక్యూ(Intelligence Quotient) టెస్ట్. మహామహులే ఆ పరీక్షలో నెగ్గాలంటే తలలు పట్టుకుంటారు. అలాంటిది తెలివితేటల్లో ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌ల స్థాయిని దాటేశాడు ఓ తెలుగు కుర్రాడు. అతడే బండి యశ్వంత్.

ఐక్యూ 162.. భాషలు 5

బ్రిటన్‌లో ఉన్న 'మెన్సా' క్లబ్ ఐక్యూను పరీక్షించడంలో ఎంతో ప్రఖ్యాతి చెందింది. ప్రపంచంలోనే అతి పురాతనమైన ఐక్యూ క్లబ్ ఇదే కావడం విశేషం. 1964లో రోలాండ్ బెరిల్, డాక్టర్ లాన్స్‌వేర్ కలిసి దీన్ని ప్రారంభించారు.

తెలివితేటలకు తూకం వేయాలంటే.. 'ఐక్యూ'(ఇంటెలిజెన్స్ కోషంట్) పరీక్షలో సత్తా చాటాల్సిందే. అందులో నెగ్గితే.. ప్రపంచ మేధావుల జాబితాలో ఒకరిగా పేరు పొందొచ్చు. బ్రిటన్‌లో ఈమధ్యే జరిగిన ఐక్యూ టెస్ట్‌లో మన తెలుగు అబ్బాయి మెరిశాడు. పన్నెండేళ్ల 'బండి యశ్వంత్' 162 మార్కులు గానూ, 162 సాధించి(ఐక్యూ పరీక్షలో అత్యధిక మార్కులు) ఔరా అనిపించాడు. వృత్తిరీత్యా యశ్వంత్ కుటుంబం లండన్‌లోని 'రీడింగ్'లో నివాసముంటుంది. యశ్వంత్ తండ్రి కృష్ణమోహన్, తల్లి మాధవి లత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా చేస్తున్నారు. కృష్ణమోహన్ స్వస్థలం తెనాలి(గుంటూర్)లోని కొలకలూరు కావడం విశేషం.



ఐక్యూ టెస్ట్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

- ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒకటి 'కెటెల్ 3బీ పేపర్'. రెండోది 'కల్చర్ ఫెయిర్ స్కేల్'. ఈ రెండూ కలిపి రెండున్నర గంటల పరీక్ష ఇది. మొదటి పేపర్లో 42 ప్రశ్నలుంటే, రెండో దాంట్లో 250 ప్రశ్నలు ఉంటాయి.
- ఇందులో కష్టమైన ఇంగ్లీష్ పదాలకు అర్థాలు, వ్యతిరేక పదాలతో పాటు, బంధుత్వ ప్రశ్నలు, చిక్కులెక్కలు, మెదడు స్థాయిని పరీక్షించే తార్కిక ప్రశ్నలుంటాయి.

Mensa
The High IQ Society

'నేను ఈ విజయాన్ని నమ్మలేకపోతున్నాను. ఎంతో ఆనందంగా ఉంది. నాకు పజిళ్లు పూర్తి చేయడమంటే భలే సరదా. రూబిక్ క్యూబ్ సాల్వ్ చేసేదాకా పట్టు వదలను. త్వరలోనే ముంబైలో జరిగే 'ప్రపంచ రూబిక్ క్యూబ్ టోర్నమెంట్'లో పాల్గొనబోతున్నాను. నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులంటే చాలా ఇష్టం. భవిష్యత్తులో మంచి వ్యాపారవేత్తను కావాలని అనుకుంటున్నాను. కాల్పనిక కథలు చదువుతుంటాను. కొత్త టెక్నాలజీ గురించి ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాను. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించాను. క్రికెట్ నా ఫేవరేట్ గేమ్. జర్మనీ, ఫ్రెంచి, స్పానిష్ భాషల్లో కూడా మాట్లాడగలను. ప్రస్తుతం లాటిన్, రష్యన్ భాషలను నేర్చుకుంటున్నాను. 'ఆస్ట్రానమీ క్లబ్'లో నేను ఓ మెంబర్‌ని కూడా. నాకు ఇష్టమైన పనిని, మనసు పెట్టి చేస్తాను'.

- యశ్వంత్

నవ్వుల్ నవ్వుల్

ఇద్దరు మేధావుల మాటలు..

మిస్టర్ మేధావి లింగం : ఒరేయ్! నువ్వు గేదె మీద వెళ్తున్నావు కదా. నిన్ను పోలీసులు పట్టుకుంటారు.

మిస్టర్ మేధావి గంగ : ఎందుకురా?

మిస్టర్ మేధావి లింగం : నువ్వు హెల్మెట్ పెట్టుకోలేదు కదా!

మిస్టర్ మేధావి గంగ : ఒరేయ్ ఇది ఫోర్ వీలర్. అందుకే బెల్టు పెట్టుకున్నా చూడు.

మిస్టర్ మేధావి లింగం : !!!!!!!!

చెప్పగలరా?

ఉరిలో ఉన్నా
కానీ గురిలో లేను

మేడలో ఉన్నా
కానీ మేనులో లేను

రాతలో ఉన్నా
కానీ రాయిలో లేను

అయితే ఇంతకీ
నేనెవర్నో
చెప్పగలరా?

రంగులు దిద్దాం



జవాబులు

చెప్పగలరా? : ఉడత

జంతర్‌మంతర్ : 1. వినయం 2. కొరత 3. శిబిరం 4. వాకిలి


జంబ్లింగ్ వర్డ్స్ : 1.COLD 2.SOFT 3.RIDE 4.LIKE

జంబ్లింగ్ వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. LCOD ▸ ....
2. STOF ▸ ....
3. DERI ▸ ....
4. KELI ▸ ....

దారి కనుక్కోండి



బొమ్మ గీయండి



ఎడతెరిపిలేని వర్షం

• రైతుల్లో ఆశలు • నిజామాబాద్ జిల్లాలో పెరగనున్న భూగర్భ జలాలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

నిజామాబాద్ జిల్లా అంతటా ఎడతెరపి వర్షం పడింది. నిజామాబాద్ నగరంతో పాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో వర్షం పడటంతో రైతాంగంలో ఉత్సాహం నెలకొంది. జోరుగా రోజంతా వర్షం పడుతుండటంతో ఖరీఫ్‌లో వేసిన పంటలు బయట పడతాయని సంతోషం రైతుల్లో ఏర్పడింది. జిల్లాలో సాధారణ వర్షపాతానికి మించి ఒకేరోజు పడటంతో పంట పొలాలన్నింట్లో నీళ్లు నిలిచాయి. నగరంలోని మురికి కాలువలన్నీ పొంగిపొర్లాయి. జిల్లాలో గడిచిన రెండున్నర నెలల్లో ఇప్పటి వరకు భారీ వర్షం పడలేదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించడంతో శనివారం ఉదయం నుంచే ఈ వర్షం మొదలైంది. రాత్రి వరకు కొనసాగూతూనే ఉంది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ వర్షం పడింది. జిల్లాలో సగటు వర్షపాతం 12 మిల్లీమీటర్లు నమోదైంది. కొన్ని మండలాల్లో భారీ వర్షాలు పడగా మరికొన్ని మండలాల్లో కొంతమేర వర్షం పడింది. ఎడతెరపి లేకుండా పడుతున్న వర్షాల వల్ల పంట పొలాల్లో నీళ్లు చేరాయి. రైతుల్లో ఆశలు చిగురించాయి. గత 15 రోజులుగా వర్షాలు లేక సోయా, వరి పంటలు ఎండిపోయే దశలో ఉన్నాయి. వీటితో పాటు కొన్నిచోట్ల కంది, పెసర, ఇతర పంటలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. మొక్కజొన్న పంట చాలా గ్రామాల్లో నీళ్లు అందక ఎండిపోయే పరిస్థితికి వచ్చింది. ఒక తడితో బయటపడే అవకాశం ఉన్న మొక్కజొన్నకు ఈ వర్షం ఊపిరిపోసింది. రైతులకు ఖరీఫ్ పంట ఎలాంటి ఇబ్బందులు లేకుండా నష్టాల నుంచి బయటపడే పరిస్థితి ఏర్పడింది. జూన్ నుంచి ఇప్పటి వరకు రోజంతా వర్షం పడలేదు. శనివారం రోజు మాత్రమే జిల్లా అంతటా వర్షం నమోదైంది. ఈ రెండున్నర నెలల్లో కొన్ని మండలాల్లో వర్షం పడితే మరికొన్ని మండలాల్లో పడలేదు. ఇప్పటి వరకు జిల్లాలో సగటు వర్షపాతం నమోదు కాలేదు. చాలా మండలాల్లో సాధారణ వర్షపాతం కన్న తక్కువగా పడింది. జిల్లా సగటు వర్షపాతం కన్న తక్కువగా పడటంతో భూగర్భ జలాలు కూడా తగ్గిపోయాయి. ఒకేరోజు ఎడతెరపి లేకుండా ఒకేమాదిరిగా వర్షం పడటంతో భూగర్భ జలాలు కూడా పెరుగుతాయని భూగర్భ జల వనరుల శాఖ అధికారులు తెలిపారు. శనివారం కురిసిన వర్షం చాలా పంటలకు ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. జిల్లాలో భారీ వర్షం పడుతుండటంతో ఖరీఫ్ పంట బయట పడుతుందని వారు తెలిపారు. వరికి మాత్రం చెరువుల్లో కొంతమేర నీళ్లు వస్తే ఉపయోగం ఉంటుందన్నారు. జిల్లాలో పడుతున్న వర్షం ఏకదాటిగా నిజామాబాద్ నగరంలో పడటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. మోరీలన్నీ పొంగిపొర్లాయి. భూగర్భ డ్రైనేజీ పనులు జరుగుతున్న ప్రాంతంలో నీళ్లు నిలవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ పూడ్చి వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షం పడటం వల్ల నిజామాబాద్ నగరంలో చాలా కాలనీల్లోని మోరీలు సక్రమంగా పారకపోవడం వల్ల నీళ్లన్నీ రోడ్లపైకి వచ్చాయి. మొత్తంగా ఈ వర్షం రైతులతో పాటు భూగర్భ జలాల పెంపుకు ఉపయోగపడుతుందని వాతావరణ శాఖ జిల్లా అధికారులు తెలిపారు. మరో రెండు రోజుల పాటు ఇదేరీతిలో జల్లులు ఉంటాయని తెలిపారు.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జలమయమైన హైదరాబాద్ రోడ్డు



..మార్కెట్ రోడ్డు

బీజేపీలోకి భారీగా చేరికలు

❖ కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రాష్ట్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పర్యటన సందర్భంగా బీజేపీలో భారీ చేరికలుంటాయని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖల మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. సెప్టెంబరు 10, 11, 12వ తేదీల్లో జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా రాష్ట్రంలో పర్యటిస్తారన్నారు. వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ సమయంలో ఆయన సమక్షంలో పార్టీలో చేరే అవకాశం ఉందన్నారు. నిజామాబాద్‌లో శనివారం కార్మిక, ఉపాధి కల్పన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. పార్టీ కార్యాలయంలో సంస్థాగతంగా చర్చించారు. నిజామాబాద్ జిల్లా నుంచి కూడా సీనియర్ నేతలు పార్టీలో చేరుతారని ఆయన తెలిపారు. ఎవరెవరు ఏ పార్టీ నుంచి చేరుతారో తాను ఇప్పుడే చెప్పలేనన్నారు. అమిత్‌షా పర్యటన రోజు వారి పేర్లను రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటిస్తారని ఆయన తెలిపారు. నిజామాబాద్ రాజ్యసభ సభ్యులు డీఎస్ తనయుడు అరవింద్ చేరుతారని అడిగిన ప్రశ్నకు ఆయన దాటవేశారు. అన్ని విషయాలు జాతీయ అధ్యక్షుడు పర్యటన సమయంలోనే మీకు తెలుస్తాయన్నారు. బీజేపీ వైపు యువతరంతో పాటు ఆయా పార్టీల నేతలు చూస్తున్నారన్నారు. భారీ మార్పులను బీజేపీలో చూడబోతారని ఆయన తెలిపారు. పార్టీ ప్రతిష్ట నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ఎక్కువ మంది పార్టీలో చేరేందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. అన్ని పార్టీల నుంచి ఈ చేరికలకు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. దేశంలోని నిరుద్యోగుల కోసమే కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళాలను నిర్వహిస్తున్నామని మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. దేశం మొత్తం మీద ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 856 జాబ్‌మేళాలను నిర్వహించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఇది ఆరో జాబ్‌మేళా అని ఆయన అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు వీటిని నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో ఉన్న 858 ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లను ఎన్‌సీఎస్ పోర్టల్‌తో అనుసంధానం చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పోర్టల్ ఆధారంగానే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్‌మెంట్‌ను అందిస్తామన్నారు. వచ్చే రెండేళ్లలో రెండుకోట్ల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తామన్నారు. ప్రైవేటు కంపెనీలో కూడా ఈ ఎన్‌సీఎస్ పోర్టల్ ద్వారానే నిరుద్యోగులకు జాబ్‌లు వచ్చేవిధంగా ఒప్పందం చేసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా ఈ పోర్టల్ ఆధారంగానే ఉద్యోగాలు వచ్చే విధంగా చూస్తామన్నారు. పదో తరగతి నుంచి ఉన్నత విద్య వరకు చదువుకున్న వారందరూ ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వారందరికీ నచ్చిన రంగాల్లో స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇస్తామన్నారు. నిరుద్యోగుల కోసం స్వయం ఉపాధి కింద వివిధ రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ముద్రా బ్యాంక్ ద్వారా రుణాలు అందిస్తున్నామన్నారు. దేశంలోని అసంఘటిత కార్మికులందరికీ సమాన వేతనం అందే విధంగా చూస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సమానవేతనంపై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టామన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచాలని కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని ప్రభుత్వ సంస్థలు అమలు చేస్తున్న సింగరేణి మాత్రం కొంత ఆలస్యంగా అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా సింగరేణిలో కూడా అమలు చేశారని ఆయన తెలిపారు. దేశంలోని పీఎఫ్ ఉన్న కార్మికులందరికీ పింఛన్ వచ్చే విధంగా చూస్తున్నామన్నారు. వారందరికీ ఈఎస్ఐ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలోని ఈఎస్ఐ ఆసుపత్రిని కూడా బలోపేతం చేస్తామన్నారు. కార్మిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో పాటు కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన పథకాలను తీసుకువస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు పల్లెగంగారెడ్డి, లోకభూపతిరెడ్డి, నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి ఆనంద్‌రెడ్డి, అర్బన్ ఇన్‌చార్జి ధన్‌పాల్ సూర్యనారాయణ, అల్జపూర్ శ్రీనివాస్, ఆలూరి గంగారెడ్డి, టక్కరి హన్మంత్‌రెడ్డి, అమృతలతతో పాటు ఇతర నేతలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దత్తాత్రేయ

కేంద్ర పథకాల పనులను వేగవంతం చేయాలి

❖ ఉభయ జిల్లాల అధికారుల సమీక్షలో కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

నిజామాబాద్ అర్బన్: ఉభయ జిల్లాలలో రోడ్లు, కమ్యూనికేషన్ రంగాలకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అధికారులను ఆదేశించారు. శనివారం నిజామాబాద్ కలెక్టరేట్‌లోని ప్రగతిభవన్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వేతనాలతో ఇబ్బంది ఉన్నందున ఆర్‌బీఐ అధికారులతో మాట్లాడి నగదు వచ్చేలా చూస్తానన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తొందరగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కేంద్రం వాటా రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్‌బీమా యోజనను సద్వినియోగం చేసుకోవాలని దీనిపై అవగాహన పెంచాలన్నారు. గత ఏడాది సోయాపంట నష్టానికి ఇన్సూరెన్స్ కంపెనీలు నష్టపరిహారం చెల్లించలేదని అధికారులు చెప్పగా సంబంధిత మంత్రితో మాట్లాడుతానని ఆయన అన్నారు. ఉభయ జిల్లాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామన్నారు. ఉభయ జిల్లాలో మొక్కజొన్న విస్తారంగా పండిస్తున్నందున అందుకు సంబంధిత పరిశ్రమల స్థాపనకు ప్రతిపాదనలు పంపాలన్నారు. నిజామాబాద్‌లో పసుపుపంటకు అధిక మద్దతుధర కల్పించేందుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. నిజాంషుగర్ ఫ్యాక్టరీపై రాష్ట్ర ప్రభుత్వ ఇష్టాప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ప్రధానమంత్రి రాజ్‌గారియోజన పథకం ప్రకారం కొత్త ఉద్యోగాల కల్పన, పీఎఫ్ బీడీ కార్మికులకు పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇళ్ల నిర్మాణానికి భూసేకరణ చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ఫారెన్ లాంగ్వేజ్ వారు ముందుకు వస్తున్నందున ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో ఇంగ్లీష్ బాషా నేర్పేందుకు వారి సహాయం తీసుకోవాలన్నారు. బీడీ కార్మికుల ఆసుపత్రుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని, 413 కిలో మీటర్ల అభివృద్ధికి ప్రతిపాదనలు వచ్చినందుకు నిధులు మంజూరికి కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఉపాధి హామీ ద్వారా 95వేల మరుగుదొడ్ల నిర్మాణానికి గాను 92 శాతం పనులు పూర్తయ్యాయని అక్టోబరు 2లోగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. కామారెడ్డి జిల్లాలో దివ్యాంగులకు, బాలికలకు సహాయం చేసే వారికి 5 శాతం జీఎస్‌టీ విధించడం వల్ల ఎవరూ ముందుకు రావడం లేదని కలెక్టర్ సత్యనారాయణ మంత్రి దృష్టికి తెచ్చారు. జిల్లాలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో బీడీ కార్మికుల సంక్షేమ సంస్థ వైస్‌చైర్మన్ భూపతిరెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

'కస్తూర్బా విద్యాలయాలను సద్వినియోగం చేసుకోవాలి'

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ జిల్లాలోని కస్తూర్బా పాఠశాలలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని 25 కస్తూర్బా పాఠశాలలో ఖాళీలు ఉన్నాయన్నారు. ఆర్మూర్‌లో 10, బాల్కొండలో 2, భీమ్‌గల్‌లో 50, బోధన్‌లో 19, ధర్పల్లిలో 27, డిచ్‌పల్లిలో 2, జక్రాన్‌పల్లిలో 16, కమ్మర్‌పల్లిలో 49, కోటగిరిలో 66, మాక్లూర్‌లో 6, మోర్తాడ్‌లో 25, నందిపేట్‌లో 22, నవీపేట్‌లో 3, నిజామాబాద్‌లో 13, రెంజల్‌లో 28, సిరికొండలో 24, వేల్పూర్‌లో 49, వర్నిలో 13, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ఎడపల్లిలో 27, మోపాల్‌లో 46, ముప్కాల్‌లో 47, ఇందల్వాయిలో 66, మెండోరాలో 63, రుద్రూర్‌లో 53, ఏర్గట్లలో 67 సీట్లు ఖాళీగా ఉన్నాయని డీఈవో తెలిపారు.

దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 1, 8




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. షాపింగ్‌కు అనుకూలం. వేడుకల్లో పాల్గొంటారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పొదుపు పథకాల్లో ఆచితూచి వ్యవహరించాలి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. తల్లి, మాతృవర్గీయులకు సంబంధించిన వ్యవహారాలు ఆవేదన కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): చర్చలు, ప్రయాణాల్లో నిదానం అవసరం. సోదరీసోదరుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన మెయిల్స్, ఫోన్ సందేశాలు అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. షాపింగ్‌లో ఖర్చులు అధికం. విలువైన వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యత గమనించాలి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వ్యక్తిగత వ్యవహారాలకు సంబంధించిన ఆలోచనలు కొలిక్కి వస్తాయి. సంకల్ప సాధనకు అధికంగా శ్రమించాల్సి ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వినోదం, ఫొటోగ్రఫీ, రచనా రంగాల వారికి అనుకూలం. సినీ, రాజకీయ, న్యాయ, బోధన రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సహకార సంఘాలు, యూనియన్ కార్యకలాపాలకు అనుకూలం. బృందకార్యక్రమాల్లో అసౌకర్యం కలిగే అవకాశం వుంది. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి వ్యాపారాల్లో లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. పెద్దలు, ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ, మన్ననలు అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): న్యాయ, బోధన, రక్షణ, రవాణా రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి. భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకుంటారు. డ్రైవింగ్, చర్చల్లో నిదానం పాటించండి. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థిక విషయాల్లో కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. సంస్మరణల్లో పాల్గొంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. వాయిదా పద్ధతులపై వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీల్లో నిదానం పాటించండి. శ్రీవారు, శ్రీమతి వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. వేడుకల్లో పాల్గొంటారు. బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, హోటల్, క్యాటరింగ్ రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా వుంటుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. సహోద్యోగుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పురపాలన గాడిలో పడేనా?

❖ కామారెడ్డి జిల్లా కేంద్రంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీలు, ప్రధాన రహదారులు ❖ తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య ❖ పట్టించుకోని పాలకులు



కామారెడ్డి జిల్లా కేంద్రంలో రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన వాహనాలు ఇలా..

ఆంధ్రజ్యోతి- కామారెడ్డి: చిన్న జిల్లాలతోనే అభివృద్ధి సాధ్యమనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిని జిల్లాగా ఏర్పాటు చేసింది. కామారెడ్డి జిల్లా కేంద్రంగా ఏర్పడి 10 నెలలు కావస్తున్నా పురపాలన మాత్రం గాడిలో పడటం లేదు. పుర ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కూడా కల్పించలేకపోతున్నారు. ఇటు అధికారులు అటూ పాలకవర్గాలు దృష్టి సారించకపోవడంతో జిల్లా కేంద్రం అభివృద్ధి బాట నడవడం లేదు. కొత్త జిల్లా పాలన మొత్తం కామారెడ్డి పట్టణ కేంద్రం నుంచే కొనసాగుతున్నా అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీంతో పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. కామారెడ్డి జిల్లాలో మూడు రెవెన్యూ డివిజన్‌లతో పాటు ఒక మున్సిపాలిటీ ఉంది. గత బల్దియా పాలనలో కామారెడ్డి పట్టణం పూర్తిగా మరుగున పడింది. పలు వివాదాలు, ఆరోపణలు, కౌన్సిలర్‌ల గ్రూపుల కుమ్ములాటలు, అక్రమ కట్టడాలు, టెండర్‌లు, కాంట్రాక్ట్‌ల పనులు, నిధుల దుర్వినియోగం లాంటి ఏదో ఒక విషయంలో రచ్చకెక్కుతున్న సంఘటలను చాలా ఉన్నాయి. జిల్లా కేంద్రమైన కామారెడ్డి పట్టణం విస్తరిస్తోంది.. శివారు ప్రాంతాలలో కొత్త కొత్త కాలనీలో ఏర్పడుతుండడంతో పాటు అపార్ట్‌మెంట్‌ల వ్యవస్థ సైతం విస్తృతంగా పెరుగుతోంది. ప్రస్తుతం పట్టణ 14.11 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించి ఉంది. అధికారికంగా 80,335 జనాభా ఉండగా అనాధికారంగా లక్షకుపైగా ఉంటారు. 33వార్డులు ఉండగా 200లకు పైగా కాలనీలు ఉన్నాయి. 40 కిలో మీటర్ల మేరకు బీటీ రోడ్లు, 40కిలో మీటర్ల వరకు సీసీ రోడ్డు, 60 కిలో మీటర్ల వరకు మెటల్ రోడ్లు, 80 కిలోమీటర్ల వరకు కచ్చా రోడ్లు ఉన్నాయి. 25 కిలో మీటర్ల వరకు వరద కాలువలు, 85.2 కిలో మీటర్ల వరకు పక్కాకాలువలు, 10 కిలో మీటర్ల వరకు కచ్చా మురుగు కాలువలు ఉన్నాయి.

పట్టణం విస్తరిస్తున్నా అభివృద్ధి శూన్యం

కామారెడ్డి పట్టణం రోజురోజుకు విస్తరిస్తున్నప్పటికీ అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు. చుట్టు పక్కల గ్రామాలు మండలాల నుంచి వ్యాపార నిమిత్తం విద్యా, ఉపాధి అవకాశాలకై చాలా మంది పట్టణానికి వచ్చి స్థిరపడుతున్నారు. అంతేకాకుండా పట్టణం జాతీయ రహదారికి అనుకుని ఉండటం పరిశ్రమలకు పరంగా వ్యాపారంలో అభివృద్ధి చెందటం, ఎడ్యూకేషన్ హబ్, రాష్ట్ర రాజధానికి హైదరాబాద్‌కు దగ్గరలో ఉండటంతో రానున్న రోజుల్లో జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావించారు. కానీ జిల్లా కేంద్రంగా ఏర్పడి 10 నెలలవుతున్నా కనీసం పట్టణంలోని ప్రధాన రహదారిని కూడా బాగు చేయలేని పరిస్థితి ఏర్పడింది.

అస్తవ్యస్తంగా డ్రైనేజీలు, రోడ్లు

కామారెడ్డి జిల్లా పాలన కొనసాగే పట్టణంలోని డ్రైనేజీలు, రహదారుల వ్యవస్థ అధ్వానంగా ఉంటుంది. జిల్లా ఉన్నతస్థాయి అధికారులంతా పట్టణంలో ఉంటున్నప్పటికీ కనీసం ప్రధాన రహదారులకు బాగుచేయలేకపోతున్నారు. కొత్త బస్టండ్ హౌసింగ్ బోర్డు వరకు, విద్యానగర్ కాలనీ, సుభాష్‌రోడ్, సిరిసిల్లారోడ్, జన్మభూమిరోడ్డు, నిజాంసాగర్‌రోడ్, పెద్దబజార్ తదితర ప్రధాన రహదారులు పూర్తిగా పగిలిపోయి బారీ గుంతలుగా ఏర్పడ్డాయి.

కరువైన మార్కెట్‌లు

కామారెడ్డి పట్టణంలోని డైలీ కూరగాయాల మార్కెట్ ఉన్నప్పటికీ పట్టణ ప్రజలకు సరిపోవడం లేదు. కూరగాయాల మార్కెట్‌ను అభివృద్ధి చేయకపోవడంతో రోడ్లపైనే కూరగాయాల క్రయ విక్రయాలు కొనసాగుతున్నాయి. దీంతో రైతులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య

జిల్లా స్థాయి అధికారలు పట్టణంలో ఉంటూ పాలనను కొనసాగిస్తున్నారు. పట్టణానికి ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి అధికారులు రాకపోకలు పెరిగాయి. అదే స్థాయిలోనూ వాహనాల తాకిడీ పెరిగింది. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా నెలకొంటుంది. ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు పోలీసు శాఖ మున్సిపల్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ ఫలితం లేకుండాపోతుంది.

అభివృద్ధిపై దృష్టి సారించని పాలకులు

కామారెడ్డి జిల్లా కేంద్రం అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించడం లేదు. జిల్లా కలెక్టర్, ఎస్పీ లాంటి ఉన్నతస్థాయి అధికారులు స్థానికంగా ఉంటు పాలన సాగిస్తున్నప్పటికీ పట్టణం అభివృద్ధి బాటలో నడవడం లేదు. కామారెడ్డి పట్టణంలో వ్యాపారసముదాయలు, విద్యా సంస్థలతో పాటు పరిశ్రమలు, చిన్న చిన్న దుకాణాలు, షోరూంలు, అనేకంగా ఉన్నాయి. వీటి వద్ద నుంచి యేటా పన్నులు రూపంలో రావాల్సిన ఆదాయం బల్దియా అధికారులు రాబట్టడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. టౌన్‌ప్లానింగ్ విభాగం పూర్తిగా చతికిల పడింది. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి తమ సమస్యలను పరిష్కరించి బల్దియా పాలనను గాడిలో పెట్టాలని, జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని పుర ప్రజలు కోరుతున్నారు.

శిక్షణతోనే వృత్తిలో నైపుణ్యం


● కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి: శిక్షణతోనే మనుసుకు ఒత్తిడి తగ్గి వృత్తిలో నైపుణ్యం పెరుగుతుందని కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ అన్నారు. శనివారం స్థానిక ఆర్కే డిగ్రీ కళాశాలలో ముఖ్య ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు జరిగిన ఈ- లెర్నింగ్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఆరు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. వీటిలో తెలంగాణ రాష్ట్రం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 9వేల మందికి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అందరిని నైపుణ్యం గల అధికారులుగా తీర్చిదిద్దడమే దీని లక్ష్యమని అన్నారు. ప్రతీ ఉద్యోగి తన వృత్తిలో నిరంతరం నేర్చుకుంటునే ఉండాలన్నారు. తాను ఆలోచించేంది చెప్పాలని, చెప్పింది చేయాల న్నారు. ముఖ్యంగా టైమ్ మేనేజ్‌మెంట్ పాటించాలని శిక్షణ లేని నైపుణ్యం ఎక్కువ కాలం మనలేదని అన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవాలని అన్నారు. ఈ శిక్షణలో 15 మాడ్యుల్స్ ఉన్నాయని, వీటిని ఆచరణలో పెడితే మనలో వ్యక్తిత్వ వికాసం పెరిగి పనిలో సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. వ్యక్తిగత విలువల నుంచి సంస్థాగత విలువలుగా పరిణమించవచ్చని అన్నారు. శిక్షణ కలిగిన నైపుణ్యం వలన వ్యక్తి గత జీవితానికి సంబంధించి గానీ, వృత్తి పరంగా గానీ విజయవంతమవుతాయని తెలిపారు. ప్రతీ సమస్యలు పెద్దదిగా భావించకుండా దాని తీవ్రత తగ్గించేందుకు ఆలోచన సరళిని పెంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఇలాంటి శిక్షణ కార్యక్రమాల్లో ఉద్యోగులు పాల్గొని తమ దైనందిక జీవితంలో విజయవం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో 386 మంది ఉద్యోగులు పాల్గొంటున్నారని తెలిపారు. 15 మాడ్యూల్స్‌లో శిక్షణ నిస్తున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు ఈ మాడ్యూల్స్ పాటించినట్లయితే పని సౌలభ్యం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీ కో-ఆర్డినేటర్ ఆంజనేయులు ఉద్యోగులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డి, డీటీడబ్ల్యూవో గంగాధర్, డీఎస్‌వో గంగాధర్, ఎంఆర్‌వో రవీందర్, సీపీవో శ్రీనివాస్, ఉపగణాంక అధికారి శివకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కామారెడ్డి కలెక్టర్ సత్యనారాయణ

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20
సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM
బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM
మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM
సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర** 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నేడే చూడండి



పద్మావతి సినీప్లెక్స్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్ 11.45AM, 11.00PM
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ 11.00,4.55,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్ 11.00 PM
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట 11.00,2.40,7.55
PVR ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 11.55,2.40,5.25,10.50
INOX జి.వి.కె. మాల్ ఎ/సి - బంజారాహిల్స్ 10.40,7.35
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ 10.55,7.15
బిగ్ సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్ 10.40,4.40
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్ 10.40,4.40
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి 11.20,4.55,10.30
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 2.20, 7.15
Cinépolis మంత్రామాల్ ఎ/సి- అత్తాపూర్ 10.40,3.50,10.20
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00, 4.40
మీరజ్ శాలిని శివాని ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ 1.35,10.15
ASIAN ఎంక్యూబ్ ఎ/సి- అత్తాపూర్ 11.00,4.50

ఇంద్ర స్వప్న మాల్ ఎ/సి - బీదర్ | శెట్టి మల్టీప్లెక్స్ ఎ/సి - గుల్బర్గా
ముక్తా ఎ2 ఎ/సి - గుల్బర్గా | మీరజ్ సినిమాస్ ఎ/సి - గుల్బర్గా

RAGHUVARAN IS BACK

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
Cinetown సినీటౌన్ - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS

SUCCESSFULL YOUTHFUL HIT...



అంజలి ఎ/సి - సికింద్రాబాద్

PVR ఎ/సి - కూకట్‌పల్లి | ఎ/సి - అమీర్‌పేట్ | Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి | Cine Planet ఎ/సి - కొంపల్లి

అలంకార్ 70 ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎ/సి - కొత్తగూడెం
రాజా డీలక్స్ ఎ/సి - కరీంనగర్
ASIAN శ్రీదేవి ఎ/సి - హన్మకొండ
GEETHA ASIAN గీతా ఎ/సి - నిజామాబాద్

త్వరలో: వెంకటేశ్వర ఎ/సి - మర్రిపెడ, వెంకటేశ్వర - తిరుమలగిరి

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN - ఉప్పల్ 1.45,7.45
ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి



శ్రీమయూరి 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 6.15,9.15

'ఆంధ్రజ్యోతి' పరిశీలన


కొండాపూర్ జీపీలో తుప్పు పడుతున్న సోలార్ పంపుసెట్ల కోసం తయారు చేసిన స్టాండ్లు

తండాల్లో ప్రారంభంకాని సోలార్ పంపుసెట్ల పనులు

- నిధులు మంజూరైనా పనులు మొదలుకాని వైనం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్లు, అధికారులు

సిరికొండ : భానుడి ఉగ్రరూపాన్ని సౌరశక్తిగా మలుచుకుని సోలార్ పంపుసెట్ల ద్వారా తండాల్లోని ప్రజలకు తాగు నీటిని అందించే పనులను ఏడాదిన్నర కాలం కిందట ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేయకుండా కాలయాపన చేస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహారిస్తున్నారు. భానుడి ప్రతాపానికి నీరింకిపోయి ప్రజల దాహార్తి తీరక గొంతులు ఎండి పోతున్నాయి. భానుడి ఉగ్ర రూపాన్ని సౌరశక్తిగా మలుచుకున్న జాతీయ గ్రామీణ తాగునీటి పథకం సోలార్ పంపు సెట్ల ద్వారా తండాల్లోని ప్రజలకు తాగునీటిని అందించే పనుకు శ్రీకారం చుట్టింది. మారుమూల గ్రామాల్లో మంచినీటి పథకాలున్నప్పటికీ విద్యుత్ సమస్యలతో ప్రజల దాహం తీరక పథకాలు నిరూపయోగంగా మారుతున్నాయి. దీని వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా తండాల్లోని గిరిజనులు తాగునీటి కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రజలకు విద్యుత్ సమస్య వల్ల తాగునీటి సమస్య రాకుండా ఉండడం కోసం జాతీయ గ్రామీణ తాగునీటి శాఖ వారు సోలార్ పంపు సెట్లను వాడుకలోకి తీసుక రావడానికి ఒక్కొక్క యూనిట్ నిర్మాణానికి రూ4.50 లక్షల చొప్పున ఏడాదిన్నర కిందట కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నిజామాబాద్ సబ్‌డివిజన్ పరిదిలోని సిరికొండ,దర్పల్లి మండలాల్లోని తొమ్మిది తండాలోని ప్రజలకు సోలార్ పంపు సెట్ల ద్వారా తాగు నీటిని అందించడానికి ఈ నిధులను మంజూరు చేసింది. తాగునీటి సరాఫరాల ఇంజనీరింగ్ అధికారులు నీళ్ల అదికంగా ఉన్న బోరుబావులను ఎంపిక చేశారు. బోరుబావి వద్ద ఇనుప స్టాండ్‌లను ఏర్పాటు చేసి ఐదు వందల లీటర్ల సింటెక్స్ ట్యాంకుని ఏర్పాటు చేస్తారు. బోరుబావి వద్ద సోలార్ ప్యానల్‌ను ఏర్పాటు చేసి. బోరుబావిలో సోలార్ పంపు సెట్లను దించి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి. ఈ పనులు చేయడంతో పాటు 150 మీటర్ల పైపులైను నిర్మాణం చేసి మూడు చోట్ల పబ్లిక్ కుళాయిలు (నల్లాలు) బిగించాలి. సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వర్జన్‌తండా, కొండపూర్ గ్రామ పరిధిలోని సర్పంచ్‌తండా, రావుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని జంగ్లోటి తండా,న్యావనంది తండా పరిధిలోని జగదాంబ తండా, రేకులపల్లి తండాలో సౌరశక్తిద్వారా తాగునీటి ని అందిచడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నిధులు మంజూరు అయ్యి ఏడాదిన్న కాలం గడిచి పోయింది. సంబంధిత కాంట్రాక్టర్ మాత్రం పనులు ప్రారంభించ లేదు, కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యలయంలో స్టాండ్‌కు ఉపయోగించే పరికరాలను మాత్రం దించేసి వెళ్లారు. అవి తుప్పు పట్టుతున్నాయి. నిధులు మూలుగుతున్న గ్రామీణ తాగునీటి సరాఫరాల ఇంజనీరింగ్ అధికారులు మాత్రం పనులు చేయించడంలో జాప్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రజల దాహార్తిని తీర్చే పథకాల పనుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారుల పట్ల ఉన్నాతాధికారులు కఠినంగా వ్యవహరిచాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు. పనులను త్వరగా పూర్తి చేయించి తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.సోలార్ పంపుసెట్లను తాగునీటికి ఉపయోగిస్తున్న విధానాన్ని గమనించి గిరిజనులు వ్యవసాయ పంపుసెట్లుగా ఉపయోగించడానికి ఆస్కారం ఏర్పడుతుంది. తాగు నీటి పథకాలకు బాగ పనిచేస్తే రానున్న రోజుల్లో వ్యవసాయంతో పాటు తండాల్లో రాత్రివేళలో వెలుగులు విరజిమ్మడానికి ఈ సోలార్ పంపుసెట్లు మార్గదర్శకంగా నిలుస్తాయి. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గిరిజనులు అభిప్రాయపడుతున్నారు.

కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం..

సౌరశక్తి ద్వారా తాగునీటిని అందించే పనులు చేయని కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ చేశాం. పదిహేను రోజుల క్రితమే కాంట్రాక్టర్‌కు నోటీసులు పంపాం. కాంట్రాక్టర్ ఇచ్చే సమాధానాన్ని బట్టి చర్యలు తీసుకుంటాము. ఈ ట్యాంకుల పనులు పూర్తయితే గిరిజన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చే నిధులతో పనులు చేయిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుంది. నిధులు వెనక్కి పోకుండా సకాలంలో పనులు చేయించడానికి ప్రయత్నిస్తున్నాము.

-రాజ్‌కుమార్,
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్

జలమయం







నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వర్షంలో వాహనదారుల పాట్లు









కామారెడ్డి జిల్లా కేంద్రంలో వర్షం కురుస్తున్న దృశ్యాలు

జలమయమైన నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణ



నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలు జలమయంగా మారాయి. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా కుండపోతగా వర్షం కురిసింది. ప్రధాన రోడ్లతో పాటు కాలనీల్లోని వీధులన్నీ పూర్తిగా వర్షం నీటితో నిండిపోయాయి. దీంతో జనజీవనం స్తంభించిందిపోయింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 12 మి.మీల వర్షాపాతం నమోదు కాగా కామారెడ్డి జిల్లాలో 12.8 మి.మీల వర్షాపాతం నమోదైంది.


నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జలమయమైన రోడ్లు


కామారెడ్డిలో వర్షంలో ప్రజల ఇబ్బందులు







పెసరను దూస్తున్న కూలీలు



అయ్యో అన్నదాత

వర్షంతో పెసర పంటకు నష్టం


ఆందోళనలో అన్నదాతలు

మద్నూర్ : ఆరుగాలం శ్రమించి పండించిన పెసర పంట చేతికొచ్చే సమయంలో వర్షం కారణంగా పంట దెబ్బతిని నష్టపోతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చేతికొచ్చిన పెసర పంట తడిసి ముద్దైంది. మండలంలో 5993ఎకరాలలో ఈ యేడాది రైతులు పెసర పంట సాగు చేశారు. ఈపాటికే పెసర పంట ఇంటికి రావాల్సి ఉండగా పెసరపంట మొదట్లో వర్షాలు లేక పంట చేతికి రాలేకపోయింది. పంట చేతికి వచ్చే సమయంలో వర్షాలు కురవడంతో చేలల్లో ఉన్న పెసర పంట ఇంటికి తరలించడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. వర్షంకారణంగా దిగుబడి రావాల్సిన పెసర పంట ఎకరానికి రెండు నుంచి రెండున్నర క్వింటాళ్ల దిగుబడి వస్తుందని, ఒకవేళ ఈ అకాల వర్షం రానట్లయితే 5 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేదని రైతులుఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షం ఇంతటితో ఆగిపోయినట్లయితే రైతు ఇంటికి పెసర పంట వస్తుంది. లేదంటే చేలల్లోనే పంట నష్టపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శిథిలమైన వాటర్ ట్యాంకులను తొలగించండి సారూ..

మద్నూర్ : కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో శిథిలావస్థలో ఉండి నిరూపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మండలంలోని లింబూర్, పెద్ద శక్కర్గ గ్రామాల్లో ఐదేండ్లనుంచి నిరూపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకులను తొలగించి ప్రజలకు ప్రమాదం నుంచి కాపాడాలని కోరుతున్నారు. శిథిలావస్థకు చేరుకున్న వాటర్ ట్యాంకులు ప్రజలకు ఎటువంటి ఉపయోగంలో లేదని, నాలుగు, ఐదు సంవత్సరాలుగా ఈ ట్యాంకులో నీళ్ల నింపడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ట్యాంకులు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలిపోతాయోనని ప్రజలు భయందోళన చెందుతున్నారు. జనవాసాల మధ్య ఉన్న ఈ ట్యాంకులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఇవి కూలినట్లయితే చుట్టప్రక్కల వారి ఇండ్లతో పాటు ప్రాణనష్టం జరిగే అవకాశాలున్నాయి. ఆయా గ్రామల సర్పంచులు పలు మార్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు ట్యాంకులు కూల్చి వేయాలని సమాచారం ఇచ్చినప్పటికీ నాలుగేండ్లుగా అలాగే ఉన్నాయని అధికారులు స్పందించడం లేదని ఆయా గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

జర దేఖో





లింబూర్, పెద్ద శక్కర్గలో నిరుపయోగంగా ఉన్న వాటర్‌టాంకులు

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00

నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00

సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

ASIAN MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR CINEMAS INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR CINEMAS CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX 11.15,1.00,4.10,7.25,10.40

INOX M.P. MALL 10.50,12.55,4.00,7.05,10.10

BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00

ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

- వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం ఎ/సి -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC Cinemas **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC Cinemas **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

SVC Cinemas **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR Cinemas Inorbit Mall మాదాపూర్ - 1.40,10.40

PVR Cinemas RK Complex బంజారాహిల్స్ - 10.50,4.10

PVR Cinemas Central Mall పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR Cinemas Froum Mall 11.05,4.20,7.30,10.45

INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas Ameerpet అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis Kukatpally ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - Malkajgiri ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis Attapur అత్తాపూర్ 10.20,4.20,7.15

Asian SPR Multiplex Kukatpally ఎ/సి - 10.50,4.30,10.20

Asian Cinemas Attapur 10.50,4.30,7.30

Asian Radhika Movieplex కాప్రా - 10.50,4.25,10.20

Asian Cine Square Uppal 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

Miraj Cinemas ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

BVK Multiplex L.B.Nagar 11.00,2.00,10.20

Asian Cinemas హన్మకొండ - 10.40,4.30,10.25

Geetha Asian నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC Cinemas ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SV Cinemas - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 11.15,6.15

శివ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15

షా మల్టీప్లెక్స్ ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి 70 ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00


భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
- దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
కరీంనగర్ - 6.15,9.15
వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	ప్రతీమ - కరీంనగర్
ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఈనెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - బంజారాహిల్స్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - పంజాగుట్ట	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX - బంజారాహిల్స్	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN షా షహెన్‌షా - చింతల్
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
ఎ/సి - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

దేశాయిపేట్ వాసికి ఫొటోగ్రఫీలో ఫెల్లోషిప్ అవార్డు

బాన్సువాడ: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిగ్మాఅకాడమి ఆఫ్ ఫొటోగ్రఫీఆఫ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో హైదరాబాదులోని సాలర్జంగ్ మ్యూజియంలో శనివారం అంతర్జాతీయ ఫొటోగ్రాఫీల పురస్కారాలను అందజేశారు. అందులో బాన్సువాడ మండలం దేశాయిపేట్ గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ గంగాధర్‌యాదవ్‌కు ఫిష్ డైరెక్టర్ జనరల్ బికె సిన్హా, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాములు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి అంతర్జాతీయస్థాయిలో పురస్కారాలు అందుకున్న గంగాధర్ యాదవ్‌కు గ్రామస్తులు, కుటుంబసభ్యులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

పట్టణంలో వానరసైన్యం హల్‌చల్

● ఇళ్లు గుల్ల చేస్తున్న వైనం ● కోతుల బెడదతో ప్రజల బెంబేలు ● కానరాని అటవీ శాఖాధికారుల చర్యలు

బాన్సువాడ: పట్టణంలో వానర సైన్యం హల్‌చల్ చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా కాలనీలోకి ప్రవేశించి ప్రజలను హడలెత్తిస్తున్నాయి. అంతేకాకుండా చుట్టు పక్కల ఉన్న ఇళ్లను గుల్ల చేస్తున్నాయి. శ్రీరామ కాలనీ, పాత బాన్సువాడ, బేతాళ స్వామి కాలనీల్లో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రమవుతుంది. కోతుల బెడదతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కోతులు గుంపులుగా కాలనీలోని పలు ఇళ్లల్లోకి చొరబడి అందిన వస్తువును ఎత్తుకెళ్తున్నట్లు కాలనీ వాసులు వాపోతున్నారు. కోతులను తరుముదామనుకున్న వారిపై దాడులు చేస్తున్నాయని భయాందోళనకు గురవుతున్నారు. జనాలపై తరుమా దాడిచేస్తూ కోతులు భయాందోళన కలిగిస్తున్నాయి. ఒక్కోసారి ఇళ్లనుంచి బయటకు రావాలంటేనే జంకాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. చేసేదేమి లేక ప్రజలు టపాకాయలతో కోతులను తరిమేస్తున్నారు. కోతుల బెడద తీవ్రమవుతుండడంతో కోతులను నియంత్రించాలని అటవీ శాఖాధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయిందని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అటవీశాఖాధికారులు స్పందించి కోతుల నుంచి విముక్తి కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.



బాన్సువాడలో ఇళ్లపై స్వైర విహారం చేస్తున్న కోతులు

బీర్కూర్ టీటీడీ దేవస్థానంలో భక్తుల రద్దీ

● పదివేల మందికి అన్నదానం

బీర్కూర్: హిందువులకు అత్యంత పవిత్రమైన శ్రావణమాసంలో ఆఖరి శనివారం కావడంతో బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానం భక్తుల తాకిడితో కిటకిటలాడింది. ఆలయంలోని శ్రీవారిని, అమ్మవార్లను సుమారు పదివేల మంది భక్తులు దర్శించుకున్నారు. శ్రీవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు రద్దీ కొనసాగింది. ఇదిలా ఉండగా తిమ్మాపూర్ గ్రామస్థులు దేవస్థానంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 10వేల మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ద్రోణవల్లి సతీష్, అశోక్, అప్పారావు, కమ్మసత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, ఆలయ మేనేజర్ లింగాల కృష్ణారెడ్డి, నర్సరాజు, కిరణ్‌కుమార్, సాయి, ఆకుల మురళి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భక్తుల తాకిడితో కిటకిటలాడిన ఆలయం

వర్షాలు విస్తారంగా కురిపించు దేవుడా!

బీర్కూర్: వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచిపోతున్నా సరైన వర్షాలు కురవకపోవడంతో రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీంతో గ్రామాల్లో వరుణ దేవుడి కరుణ కోసం ప్రత్యేక పూజలు, ప్రార్థనలు కొనసాగుతున్నాయి. శనివారం బీర్కూర్ మండలం భైరాపూర్ గ్రామంలోని చిన్నారులు హనుమాన్‌స్వామికి, భైరవదేవునికి ప్రత్యేక పూజలు, నిండు బిందెలతో జలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు మాట్లాడుతూ వరుణదేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించాలని ప్రార్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిగణేశ్, మహేశ్, విష్ణు, సాయికుమార్, గణేశ్, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



భైరవ దేవునికి జలాభిషేకం చేస్తున్న చిన్నారులు

విద్యార్థులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలి

● జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్

నిజాంసాగర్: మండలంలోని ఒడ్డేపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన తట్టు, రూబెలా టీకాల కార్యక్రమాన్ని శనివారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందిస్తున్న టీకాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో 9నెలల నుంచి 15ఏళ్ల లోపు పిల్లలందరికి తప్పకుండా టీకాలు ఇవ్వాలని వైద్యశాఖాధికారులను ఆదేశించారు. టీకాలు అందించడంలో నిర్లక్ష్యం వహించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగయ్య, హెచ్‌ఈవోకాంతయ్య, సిహెచ్‌వో సావిత్రి, హెచ్‌ఎం సుమలత తదితరులు పాల్గొన్నారు.

పిట్లం, మద్నూర్ మండలాల్లో..

పిట్లం: మండల కేంద్రంలో శనివారం ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు లయన్స్‌క్లబ్‌శాఖ వారి ఆధ్వర్యంలో తట్టు నివారణకు మిజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా శనివారం వివేకానంద విద్యాలయం, సరస్వతీశిశుమందిర్ పాఠశాల విద్యార్థులకు పిట్లం వైద్యాధికారి నరేందర్, టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సంతోష్, కొంతం రాజు, లక్ష్మినారాయణ, విజయ్‌కుమార్, వైద్యసిబ్బంది మాణిక్యమ్మ, సాయమ్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్: మండలంలోని మెనూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రూబెల్లా వ్యాక్సిన్ టీకాలను వేశారు. ప్రధానోపాధ్యాయుడు, టీఆర్ఎస్ నాయకులు నిజామొద్దీన్, ఏఎన్‌ఎం సంగీతలు విద్యార్థులకు టీకాలను వేయించారు.



టీకాలను పరిశీలిస్తున్న డీఐవో

నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● లక్ష రూపాయల రుణాలతో నాయి బ్రాహ్మణులకు చేయూత: మంత్రి పోచారం శ్రీనివాస్

బాన్సువాడ: రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారంశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నాయిబ్రాహ్మణుల సంఘభవనంలో నాయిబ్రాహ్మణుల దైవం శ్రీసంత్‌సేవా మహరాజ్ పుణ్యతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని సంత్‌సేవా మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని నాయిబ్రాహ్మణులకు చేయూత కల్పించేందుకు లక్షరూపాయల రుణాలను అందజేసి వారికి ఆర్థిక ప్రోద్బలానికి తోడ్పాటు జరుగుతుందన్నారు. రుణాలను తిరిగి చెల్లించకుండా నాయి బ్రాహ్మణులు సెలూన్లు ఏర్పాటు చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణసంఘ జిల్లా అధ్యక్షుడు శివరాం, ఏఎంసీ చైర్మెన్ నార్లసురేష్, సర్పంచ్ వాణి, మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, సొసైటి చైర్మెన్ ఎర్వల కృష్ణారెడ్డి, నాయకులు దుద్దాల అంజిరెడ్డి, జంగం గంగాధర్, బాబా, దాసరి శ్రీను, నార్ల ఉదయ్, కొత్తకొండ భాస్కర్, పాత బాల కృష్ణ, తుకారం నాయి బ్రాహ్మణసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పోచారం

10వ తరగతి మండల టాపర్‌లకు నగదు..

బాన్సువాడమండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివి ఉత్తీర్ణులై టాపర్స్‌గా నిలిచిన విద్యార్థులకు పట్టణంలోని రెడ్డిసంఘంలో లతీఫ్‌కమ్యూనికేషన్ యజమాని ఎస్.ఏ. లతీఫ్ నిర్వహించిన నగదు ప్రోత్సాహక కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని 14మంది టాపర్స్ విద్యార్థులకు వెయ్యి రూపాలయల నగదు ప్రోత్సాహకంతో పాటు మెమెంటోను మంత్రి పోచారం చేతుల మీదుగా అందజేశారు.

ఇంటర్వ్యూ

సమగ్ర సర్వేకు రైతులు సహకరించాలి



పరమేశ్, వీఆర్వో, సోమేశ్వర్

ఆంధ్రజ్యోతి: సోమేశ్వర్ గ్రామంలో మొత్తం సాదాబైనామా కోసం ఎంత మంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు?

వీఆర్వో: గ్రామంలో మొత్తం 9మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో రెండు తిరస్కరించగా, మిగతా వారికి విచారణ చేపట్టి అందజేశాం.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకానికి ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు?

వీఆర్వో: కల్యాణలక్ష్మీకి ఆరుగురు, షాదీ ముబారక్‌కు నలుగురు లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు. వారికి రూ. 51వేల చొప్పున అందజేయడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: గ్రామంలో మీరు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.దీనిపై మీ సమాధానం?

వీఆర్వో: ఆరోపణలు అవాస్తవం. ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటు వారి సమస్యలను పరిష్కరిస్తున్నాం. .

ఆంధ్రజ్యోతి: రైతు సమగ్ర సర్వే ఎంత మేరకు పూర్తి చేశారు? రైతులకు ఎలాంటి సూచనలు ఇవ్వనున్నారు?

వీఆర్వో: సమగ్రసర్వే కోసం పట్టాపాసు బుక్కు, జిరాక్సుతో పాటు బ్యాంకుఖాతా బుక్కు, జిరాక్సు, రెండు ఫోటోలు తీసుకుంటున్నాం. రైతులు సకాలంలో సకాలంలో జిరాక్సులు అందజేసి సహకరించాలి.

లెన్స్ స్టోరీ

డ్రైనేజీలు నిర్మించండి సారూ!



అధ్వానంగా ఉన్న మురికి కాలువ

పట్టణంలోని పాతబాన్సువాడ వెళ్లే దారిలో మురికి కాల్వల నిర్మాణం లేక నీరు ఎక్కడికక్కడే నిలిచి ఉంటుంది. దీంతో పరిసరాల్లో దుర్గంధంతో కూడిన వాసన వెదజల్లుతుంది. ఈ విషయమై అధికారులకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీలను నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

(-బాన్సువాడ)

టీఆర్ఎస్‌లో చేరిన రోహిదాస్(మోచి)సంఘ సభ్యులు

బాన్సువాడ: పట్టణంలోని రోహిదాస్(మోచి) సంఘంలోని టీడీపీ, కాంగ్రెస్‌లో ఉన్న సభ్యులు శనివారం టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారికి మంత్రి పోచారం పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పట్టణంలోని 75 కుటుంబాల సభ్యులు టీఆర్ఎస్‌లో చేరారని ఆయన తెలిపారు. మోచిసంఘం భవన నిర్మాణానికి రూ. 10లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. పార్టీలోకి చేరిన వారిలో మోచి అశోక్, జయరాం, సోని బలరాం, సంగయ్య, అంబిల్‌పూర్ రాజు, సంఘ సభ్యులు ఉన్నారు.

ఇంటర్వ్యూ

రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలి



సతీష్, ఏఈవో, మద్నూర్

ఆంధ్రజ్యోతి: రైతులకు సలహాలు, సూచనలు అందజేస్తున్నారా?

ఏఈవో: రైతులు పండిస్తున్న పంటలకు పురుగులు ఆశించకుండా వారికి సలహాలు, సూచనలు అందిజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం మినుము పంటకు ఆశిస్తున్న బూడిద పురుగుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి?

ఏఈవో: బుడిద రోగం నివారణకు వెటాబుల్‌సల్ఫర్ 80శాతం, డబ్ల్యూపీ ఎకరాకు 600గ్రా. లేదా ఎక్సాకోన్ జోల్ 5శాతం, ఈసీ 400మి.మీ స్ర్పే చేయాలి.

ఆంధ్రజ్యోతి: లద్దె పురుగు నివారణకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి.?

ఏఈవో: పొగాకు, లద్దెపురుగు ఆశిస్తున్నందున వీటి నివారణ కోసం ఎమామెక్టిన్, బెంజోయేట్, 5శాతం, 80గ్రా. ఎకరాకు లేదా ఇండాక్స్‌కార్డ్ 14.5శాతం 200 మీ.మీ. నీటిలో కలిపి స్ర్పే చేయాలి.

ఆంధ్రజ్యోతి: పత్తి పంటలో రసం పీల్చే పురుగులను ఎలా నివారించవచ్చు?

ఏఈవో: పత్తి పంటలో రసం పీల్చే పురుగులు ఆశిస్తున్నందున వీటినివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.5శాతం, ఎస్.ఎల్ 50ఎంఎల్ ఎకరాకు, ఎసిఫేట్ 15శాతం, యస్.పి 300గ్రా. ఎకరాకు స్ర్పే చేయడం వల్ల నివారించవచ్చు.

లెన్స్ స్టోరీ

భయంభయంగా చిన్నారులు



ఇరుకుదారిలో వెళ్తున్న చిన్నారులు

మద్నూర్ మండలంలోని హండెకేలూర్ అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లాలంటే చిన్నారులు భయందోళన చెందుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే దారికి ఇరువైపులా దట్టంగా పెరిగిన పొదలు ఏ వైపు నుంచి ఏ పురుగు వస్తుందోనన్న భయంతో చిన్నారులు అంగన్‌వాడి కేంద్రానికి వెళ్లడానికి భయందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సిబ్బంది పెరిగిన మొక్కలను తొలగించాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

(-మద్నూర్)

ప్రభుత్వ ఆసుపత్రిలో పెరిగిన ప్రసవాలు

మద్నూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ పక్షం రోజుల నుంచి ప్రసవాల సంఖ్య పెరిగినట్లు సిబ్బంది తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బాలింత మరణాలు, శిశుమరణాలు జరగకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించడం కోసం మాతాశిశు సంరక్షణకు కిట్‌లు అందజేస్తుంది. ఈ పథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం రూ. 15వేలతో కేసీఆర్ కిట్, గర్భిణులకు రూ. 12వేల ఆర్థిక సహాయం, ఆడపిల్ల పుడితే వెయ్యి రూపాయల ప్రోత్సాహకం, 16వస్తువులతో చిన్నారుల కోసం రెండువేల విలువైన మదర్ అండ్ బేబీ బ్యాగ్‌లు అందజేస్తుండంతో ఈ నెల 2నుంచి ప్రభుత్వ ఆసుపత్రులో ప్రసవాల సంఖ్య పెరిగినట్లు తెలుస్తుంది. ఈ పక్షం రోజుల్లో మద్నూర్ వైద్య విధానపరిషత్ ఆసుపత్రిలో 13వరకు కాన్పులు చేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. ప్రసవాల కోసం గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తుండడంతో వైద్య సిబ్బంది, స్టాఫ్ నర్సులను మరింత పెంచాల్సి ఉంటుంది. మద్నూర్ 30పడకల ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుల కొరత వల్ల, కాంట్రాక్టు నర్సులే పూర్తి సమయం ఆసుపత్రికి కేటాయించాల్సి వస్తుంది. ప్రభుత్వం స్పందించి మద్నూర్ 30పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీర్చి, ప్రసవాలు మరిన్ని జరిగే విధంగా కృషి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.



మద్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో బాలింతలు

వారంలో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

● లబ్ధిదారులకు నోటీసుల జారీ

నిజాంసాగర్: గ్రామంలోని ప్రతీ కుటుంబంలో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కోరుతు శనివారం నిజాంసాగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామంలో పంచాయతి కార్యదర్శి క్యాకప్ప, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాశ్ ఇంటింటా తిరుగుతూ లబ్ధిదారులకు నోటీసులు అందజేశారు. వారంలో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేయాలని ఎంపీడీవో రాములునాయక్ జారీ చేసిన నోటీసులను ఇచ్చి, సంతకాలు తీసుకున్నారు. ప్రభుత్వం రూ. 12వేలతో మరుగుదొడ్డి నిర్మించి ఇస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. గ్రామంలో వందమంది లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.



మరుగుదొడ్లు నిర్మించాలని నోటీసులు అందిస్తున్న పంచాయతి కార్యదర్శి

'డీజేలను అద్దెకిస్తే టెంట్‌హౌజ్ వారిపై కేసులు'

బిచ్కుంద: రానున్న గణేశ్ ఉత్సవాల దృష్ట్యా ఆయా మండపాల నిర్వాహకులకు టెంట్‌హౌస్ వారు డీజేలను అద్దెకు ఇవ్వరాదని, ఒకవేళ ఇచ్చినట్లయితే టెంట్‌హౌస్ వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని, మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉంటుందని ఆయన తెలిపారు. గణేశ్ మండపాల వద్ద మద్యం తాగడం గానీ, పేకాట వంటి వాటికి పాల్పడినట్లయితే నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. పోలీసులు టెంట్‌హౌజ్ వారికి సూచించిన విధంగా గణేశ్ మండపాల నిర్వాకులకు డీజేలను అద్దెకు ఇచ్చినట్లయితే కేసులు నమోదు చేయడంతో పాటు లక్ష రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ముందస్తు చర్యల్లో భాగంగా ముగ్గురు టెంట్‌హౌజ్ నిర్వాహకులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఆయన వివరించారు.

వేడుకలు శాంతియుతంగా నిర్వహించాలి:ఎస్సై

జుక్కల్: మండలంలో గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని జుక్కల్ ఎస్సై రవికుమార్ అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ మండపాల ధర్మకులతో, గ్రామపెద్దలతో పీస్‌ఫుల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మండపాలు, నిర్వాహకుల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో అందించాలని ఆయన అన్నారు. మైక్‌సెట్లకు, విద్యుత్ సరఫరాకు శాఖాధికారుల అనుమతి తీసుకోవాలని ఆయన అన్నారు. గణేశ్ ఉత్సవాల కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని గ్రామపెద్దలు సహకరించి సీసీ కెమెరాల ఏర్పాట్లకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లి గంగాధర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నీలు పటేల్, గ్రామపెద్దలు వినోద్‌గుప్తా, నాగభూషన్, గజానంద్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ ఆసుపత్రిని సందర్శించిన డీఎంహెచ్‌వో

జుక్కల్: జుక్కల్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శనివారం జిల్లా డీఎంహెచ్‌వో జ్యోతిసుభా సందర్శించి, రికార్డులను పరిశీలించారు. నిత్యం వచ్చే రోగుల వోపీని పరిశీలించి, రోగులకు తగిన సేవలను అందించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా లేవా ఏమైనా కొరత ఉంటే సమాచారం అందించాలని ఆమె సిబ్బందికి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు నాణ్యత గల సేవలు అందించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ రఘునాథ్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జ్యోతిసుభా

పేదలకు వరం డబుల్‌బెడ్‌రూం ఇళ్లు

● ఎంపీ బీబీపాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే





పెద్ద కొడప్‌గల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే.. పిట్లంలో డబుల్‌బెడ్‌రూం నిర్మాణానికి శిలాఫలకం ప్రారంభిస్తున్న దృశ్యం

పిట్లం: మండలంలో పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూం నిర్మాణం వరంగా మరిందని జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే అన్నారు. శనివారం పిట్లం, చిన్నకొడప్‌గల్ గ్రామాలలో డబుల్ బెడ్‌రూంఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే షిండే, ఎంపీ బీబీపాటిల్ భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి అండగా నిల్చిందని జుక్కల్ నియోజకవర్గానికి మొదటి విడత 600, రెండోవిడత 1000 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. పిట్లం గ్రామానికి 160, చిన్నకొడప్‌గల్ గ్రామానికి 50 ఇల్లు నిర్మించేదుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ వెంకటరాంరెడ్డి, వైస్ ఎంపీపీ నర్సాగౌడ్, ఎంపీటీసీఫోరం అధ్యక్షుడు జగదీష్, సర్పంచ్‌లు అంజలి, గంగారం, ఎంపీటీసీలు, విండో చైర్మెన్‌లు, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, కో ఆప్షన్‌కరీం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద మండలంలో..

బిచ్కుంద: పెద్దకొడప్‌గల్ మండలంలో మొదటివిడత డబుల్‌బెడ్‌రూం 50ఇళ్ల నిర్మాణానికి ఎంపీ బీబీపాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతు ఇళ్లు లేని నిరుపేదల కోసం కోట్ల రూపాయల వ్యయంతో నియోజకవర్గాల వారీగా డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. మొదటి దఫాలో మంజూరుకాని వారికి రెండో విడతలో వారికి ప్రాధాన్యత కల్పిస్తామని ఇందుకోసం అర్హులైన వారిని రెవెన్యూశాఖ అధికారులు సమగ్ర సర్వే కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక, సొసైటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంత్‌సేవా మహారాజ్ పుణ్యతిథి

మద్నూర్: మండలంలోని నాయిబ్రాహ్మణులు సంత్‌సేవా మహారాజ్ పుణ్యతిథి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండలకేంద్రంలోని మల్లేశ్వర మందిరంలో సంత్‌సేవా మహారాజ్ ఫోటోకు పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ధరాస్ సాయిలు, ఆలయ అర్చకులు వెంకటిమహారాజ్, నాయి బ్రాహ్మణులు బాలాజీ, మనోజ్, శివాజీ, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ మండలంలో..

జుక్కల్: మండలంలోని నాయిబ్రాహ్మణులు సంత్‌సేవా మహారాజ్ పుణ్యతిథి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలకేంద్రంలో సంత్‌సేవా మహారాజ్ ఫోటోకు పూలదండ వేసి పూజలు నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు మాట్లాడుతూ సంత్‌సేవా మహారాజ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ మండల అధ్యక్షులు సంజయ్, దత్తు, పెంటయ్య, నాయిబ్రాహ్మణులు పాల్గొన్నారు.



మద్నూర్ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీబిఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ ఛైర్మన్.

డబ్ల్యూహెచ్ఓ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచారకర్తగా మిల్కాను నియమించింది.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరీస్ గురంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వాలా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన జ్వోన్‌మిర్ డురికెన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ ద మ్యాచ్' అవార్డు హార్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెవ్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక బైపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ బైపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్ధకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్ రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్: ఇటీవల మనదేశంలో ప్యాకేజ్డ్ ఫుడ్ వినియోగం గణనీయంగా పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం రెడీ - టు - ఈట్ స్నాక్స్, నమ్‌కీన్స్ మార్కెట్ రూ.50,000 కోట్లకు పైగా ఉంది. 2014 - 19 కాలంలో సగటున ఏడాదికి 22 శాతం వృద్ధి ఉండవచ్చని పరిశ్రమ వర్గాల అంచనా. పల్లెలు, పట్టణాలు, నగరాల్లో మారుతున్న జీవన సరళి; నూతన ఉత్పత్తుల ఆవిష్కరణపై పెరుగుతున్న ఆసక్తి; పెరుగుతున్న రిటైలింగ్; ప్రభుత్వ ప్రోత్సాహకాల కల్పన వంటి కారణాల వల్ల రెడీ టు ఈట్ స్నాక్స్ మార్కెట్ రోజురోజుకీ వృద్ధి చెందుతోంది.

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్: పలు ఆరోగ్య అనుకూల లక్షణాలు ఉన్న అన్ని రకాల గింజలను కలిపి తినడం ద్వారా శరీరానికి మెరుగైన పలు పోషకాలు లభించడానికి అవకాశం ఉంటుంది. బఠాణీలు, జీడిపప్పు, వేరుశనగ వంటివాటిని నేరుగా తినడానికి వీలుగా ఉండేలా తయారుచేసి నిర్ణీత నిష్పత్తిలో వాటిని కలిపి ప్రత్యేకమైన ఒక ప్యాకెట్ ద్వారా అందివ్వడమే మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్ యూనిట్ పని.

అవసరమైన యంత్ర పరికరాలు: • ట్రే డ్రయ్యర్ • రోస్టర్ • ఫ్రయ్యింగ్ పాన్ • కోటింగ్ పాన్ • ప్యాకింగ్ మిషన్ • తూనిక యంత్రాలు తదితరాలు

ముడి పదార్థాలు: • జీడిపప్పు • వేరుశనగ గింజలు • డ్రై బఠాణీలు • వంట నూనె • ఉప్పు • మసాలా దినుసులు • ప్లాస్టిక్ ప్యాకింగ్ ఫిల్మ్ • అట్టపెట్టెలు

తయారీ విధానం: బఠాణీలను ముందుగా 8 గంటలపాటు నీటిలో నానబెట్టి తరవాత నీరు తీసివేసి రోస్టింగ్ చేయాలి. బఠాణీల పై పొర తీసివేయాలి. వేరు శనగ గింజలను కూడా రోస్టింగ్ చేసి పైపొట్టు తీసివేయాలి. నాణ్యమైన జీడిపప్పును కూడా రోస్టింగ్ చేయాలి. ఈ మూడింటిని నిర్ణీత నిష్పత్తిలో కలిపి ఉప్పు చేర్చి రెడీ టు ఈట్ స్నాక్స్‌గా ప్యాక్ చేయాలి. వీటికి కొంత పరిమాణంలో మసాలా దినుసుల పొడి కలిపి మసాలా నట్స్‌గా కూడా తయారుచేయవచ్చు. మార్కెటింగ్ అవసరాల మేరకు 35గ్రా, 100గ్రా, 250గ్రా, 500గ్రా, 1 కిలో పరిమాణాల్లో ప్యాకెట్లను రూపొందించుకోవచ్చు. ఎక్కువగా 35గ్రా, 50గ్రా ప్యాకెట్స్ వినియోగదారులకు అనుకూలంగా ఉంటాయి.

మార్కెటింగ్: వినియోగదారుల సౌలభ్యం మేరకు అన్ని రకాల రిటైల్ దుకాణాల్లో, సూపర్ మార్కెట్లలో రెడీ టు ఈట్ స్నాక్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లలో, బార్ & రెస్టారెంట్లలో వీటికి డిమాండ్ అధికంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 250 కేజీలు(ఒక రోజు - ఒక షిఫ్టుకు)

పరిశ్రమ వ్యయం: రూ.25 లక్షలు

What are the total marks scored...

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What value should come in place of the question mark (?) in the following questions?

1. $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$

(1) 196 (2) 125 (3) 169 (4) 225 (5) 81

2. $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$

(1) $\frac{23}{13}$ (2) $\frac{13}{23}$ (3) $\frac{25}{13}$ (4) $\frac{25}{26}$

(5) None of these

3. $\left\{(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right\}\div\left\{(14)^2\times(529)^{\frac{1}{2}}\right\}=?$

(1) 5.75 (2) 6.75 (3) 7.75 (4) 6.25 (5) 6.50

4. –676.76 + 1237 + 897.34 – ? = 1294.25

(1) 168.2 (2) 164.2 (3) 154.2 (4) 164.8

(5) None of these

5. $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$ = ?

(1) 1360 (2) 1177 (3) 1470 (4) 1280 (5) 1170

Direction (6-10): Study the following table carefully and answer the given questions. Table shows the percentage of marks scored by five different students in six different subjects.

Student→ Marks ↓	Math (150)	English (120)	Reasoning (50)	Computer (50)	Marketing (100)	GS (200)
Lucky	64%	65%	52%	60%	77%	49.5%
Priti	70%	50%	56%	58%	57%	54.5%
Kumkum	65%	75%	70%	54%	63%	57%
Alka	48%	55%	64%	56%	71%	61%
Poonam	56%	40%	48%	46%	53%	52.5%

6. What are the total marks scored by Priti in all the six subjects together?

(1) 378 (2) 386 (3) 388 (4) 398 (5) None of these

7. What is the average marks scored in Reasoning by all the students?

(1) 26 (2) 27 (3) 28 (4) 29 (5) None of these

8. Marks scored by Kumkum in Computer is **approximately** what percentage of marks scored by Alka in English?

(1) 42% (2) 41% (3) 40% (4) 39%

(5) None of these

9. What is the difference between the total marks scored by Lucky in Reasoning and Kumkum in GS and total marks scored by Priti in Reasoning and Alka in Math?

(1) 80 (2) 100 (3) 90 (4) 120 (5) None of these

10. What is the aggregate **approx** percentage of Poonam considering all the six subjects?

(1) 47% (2) 54% (3) 57% (4) 50%

(5) None of these

Direction (11-15) : What will come in place of question mark (?) in the following number series.

11. 3 11 ? 115 567 3411

(1) 25 (2) 27 (3) 42 (4) 37 (5) 33

12. 326.34375 219.0625 90.125 29.25 11 ?

(1) 9 (2) 8 (3) 5.5 (4) 7.5 (5) 6.5

13. 5 4 23 7 3 24 9 2 ? 11 1 14

(1) 29 (2) 31 (3) 20 (4) 21 (5) 25

14. 19 35 89 217 ? 899

(1) 429 (2) 431 (3) 420 (4) 421 (5) 467

15. 19 29 47 77 125 ?

(1) 235 (2) 283 (3) 200 (4) 220 (5) 225

16. A tank is fitted with 8 pipes, some of them that fill the tank and other pipes are meant to empty the tank. Each pipe that fills the tank can fill it in 8 hours, while each of those that empty the tank can empty it in 6 hours. All the pipes are kept open. When the tank is full, it will take exactly 6 hours for the tank to empty. How many pipes are filling the tank?

(1) 4 (2) 3 (3) 6 (4) 2 (5) None of these

17. Wheels of diameters 7 cm and 14 cm start rolling simultaneously form X and Y, 1980 cm apart, towards each other in opposite directions. Both of them make same number of revolutions per second. If both of them meet after 10 second, then find the speed of the smaller wheel.

(1) 32 cm/s (2) 42 cm/s (3) 56 cm/s

(4) 66 cm/s (5) 44 cm/s

18. There is a ring road connecting points P, Q, R and S. The road is in a complete circular form but having several approach roads leading to the centre. Exactly in the centre of the ring road there is a tree which is 20 Km from Point P on the circular road. You have taken a round of circular road starting from point P and finish at the point after touching points Q, R and S. You then drive 20 km interior towards the tree from point P and from there, reach somewhere in between Q and R on the ring road. How much distance do you have to travel from the tree to reach the point between Q and R on the ring road?

(1) 35 km (2) 42 km (3) 20 km (4) 25 km

(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

(1-5) :

1. (3) $\frac{\sqrt{4356}\times\sqrt{?}}{\sqrt{6084}}=11$

$\Rightarrow \frac{66\times\sqrt{?}}{78}=11$

$\Rightarrow \sqrt{?}=\frac{78\times11}{66}=13$

$\therefore$? = 169

2. (1) $4\frac{1}{2}+\left(1\div2\frac{8}{9}\right)-3\frac{1}{13}=?$

$=\frac{9}{2}+\left(1\times\frac{9}{26}\right)-\frac{40}{13}$

$=\frac{9}{2}+\frac{9}{26}-\frac{40}{13}$

$=\frac{117+9-80}{26}$

$=\frac{46}{26}=\frac{23}{13}$

3. (2) $\left[(441)^{\frac{1}{2}}\times207\times(343)^{\frac{1}{3}}\right]\div\left[(14)^2\times(529)^{\frac{1}{2}}\right]$

= (21 × 207 × 7) ÷ (196 × 23)

$=\frac{21\times207\times7}{196\times23}=6.75$

4. (5) – 676.76 + 1237 + 897.34 – ? = 1294.25

⇒ 1457.58 – ? = 1294.25

⇒ ? = 1457.58 – 1294.25

= 163.33

5. (4) $\frac{(22\times5+8^2+4^2)^2}{12\times25\times6\div36\times2}+\frac{85\times240\times750}{51\times8\times100}+\frac{800\times289}{17\times25}$

$=\frac{(110+64+16)^2}{100}+375+544$

$=\frac{36100}{100}+919$

= 919 + 361 = 1280

(6-10) :

6. (3) Required total

$=150\times\frac{70}{100}+120\times\frac{50}{100}+50\times\frac{56}{100}+50\times\frac{58}{100}+100\times\frac{57}{100}+200\times\frac{54.5}{100}$

= 105 + 60 + 28 + 29 + 57 + 109

= 388

7. (4) Required average

$=\frac{50}{5\times100}\times(52+56+70+64+48)$

$=\frac{1}{10}\times290$

= 29

8. (2) Required percentage (%)

$=\left[\frac{50\times\frac{54}{100}}{120\times\frac{55}{100}}\times100\right]\%$

$=\left(\frac{27}{66}\times100\right)\%$

= 40.90% ≈ 41%

9. (5) Required difference

$=\left(50\times\frac{52}{100}+200\times\frac{57}{100}\right)-\left(50\times\frac{56}{100}+150\times\frac{48}{100}\right)$

= (26 + 114) – (28 + 72)

= 140 – 100 = 40

10. (4) Total marks obtained by Poonam

$=150\times\frac{56}{100}+120\times\frac{40}{100}+50\times\frac{48}{100}+50\times\frac{46}{100}+100\times\frac{53}{100}+200\times\frac{52.5}{100}$

= 84 + 48 + 24 + 23 + 53 + 105

= 337

$\therefore$ Required % $=\left(\frac{337}{670}\times100\right)\%$

= 50.29 %

≈ 50%

(11-15) :

11. (2) The number series is as follows:

3 × 2 + 5 = 11

11 × 3 – 6 = **27**

27 × 4 + 7 = 115

115 × 5 – 8 = 567

567 × 6 + 9 = 3411

12. (4) The number series is as follows:

326.34375 ÷ 1.5 + 1.5 = 219.0625

219.0625 ÷ 2.5 + 2.5 = 90.125

90.125 ÷ 3.5 + 3.5 = 29.25

29.25 ÷ 4.5 + 4.5 = 11

11 ÷ 5.5 + 5.5 = **7.5**

13. (4) The number series is as follows:

5 × 4 + 3 = 23

7 × 3 + 3 = 24

9 × 2 + 3 = **21**

11 × 1 + 3 = 14

14. (5) The number series is as follows :

$19+2\times2^3=35$


$35+2\times3^3=89$

$89+2\times4^3=217$

$217+2\times5^3=$ **467**

$467+2\times6^3=899$

15. (3) The number series is as follows:



16. (1) Let the no. of filler pipe = x

$\therefore$ No. of empty pipe = $8-x$

ATQ, $\frac{8-x}{6}-\frac{x}{8}=\frac{1}{6}$

$\Rightarrow \frac{4(8-x)-3x}{24}=\frac{1}{6}$

$\Rightarrow 32-4x-3x=4$

$\Rightarrow 7x=28$

$\Rightarrow x=4$

17. (4) Let the speed of smaller wheel = x c.m/s

In 10 sec, it will cover $10x$ cm.

$\therefore$ Distance covered by the smaller wheel in one revolution

$=2\times\frac{22}{7}\times3.5=22$ cm

$\therefore$ No. of revolutions made by smaller wheel in 10 sec

$=\frac{10x}{22}=\frac{5x}{11}$ .... (i)

Distance covered by bigger wheel in 10 sec = $(1980-10x)$ cm

$\therefore$ No. of revolutions made by bigger wheel in 10 sec $=\frac{1980-10x}{44}$ ....(ii)

ATQ,


$\frac{5x}{11}=\frac{1980-10x}{44}$

$\Rightarrow 20x+10x=1980$

$\Rightarrow 30x=1980$

$\Rightarrow x=\frac{1980}{30}=66$ cm/sec.

18. (3)



Clearly, radius of the circle is 20 km.

Hence, One has to cover a distance of 20 km to reach a point between Q and R.

ఉద్యోగాలు

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి) - నెట్ 2017 ద్వారా **ఇ 1 లెవెల్ ఎగ్జిక్యూటివ్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

మొత్తం ఖాళీలు: 27

హ్యూమన్ రిసోర్స్ ఎగ్జిక్యూటివ్ **ఖాళీలు:** 20

అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్/ హెచ్‌ఆర్‌డి/ హెచ్‌ఆర్‌ఎం)/ పీజీ (పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్)/ రెండేళ్ల పీజీ డిప్లొమా(పిఎం/ ఐఆర్/ లేబర్ వెల్ఫేర్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: లేబర్ వెల్ఫేర్/ పర్సనల్ మేనేజ్‌మెంట్/ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ లేబర్ అండ్ సోషల్ వెల్ఫేర్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ (సబ్జెక్ట్ కోడ్ 55)/ మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ **ఖాళీలు:** 5

అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ(ఫైనాన్స్) పూర్తిచేసి ఉండాలి

వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్(సబ్జెక్ట్ కోడ్ 17)

అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్ **ఖాళీలు:** 2

అర్హత: 60 శాతం మార్కులతో పీజీ(హిందీ) పూర్తి చేసి ఉండాలి. డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ట్రాన్స్‌లేషన్ వర్క్‌లో అనుభవం ఉండాలి.

వయసు: జనవరి 1 నాటికి 40 ఏళ్లు మించరాదు

యుజిసి నెట్ సబ్జెక్ట్: హిందీ(సబ్జెక్ట్ కోడ్ 20)

ఎంపిక: యుజిసి నెట్(నవంబర్ 2017) స్కోరు, అకడమిక్ మెరిట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్ 2017కు దరఖాస్తు చేసుకొని రిజిస్ట్రేషన్/ రోల్ నెం వచ్చిన తరవాతనే ఒఎన్‌జిసికి అప్లయ్ చేసుకోవాలి

యుజిసి నెట్ 2017 ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11

యుజిసి నెట్ 2017 : నవంబరు 5

యుజిసి నెట్ వెబ్‌సైట్ : http://cbsenet.nic.in

ఒఎన్‌జిసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 21 నుంచి

ఒఎన్‌జిసి ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 19

ఒఎన్‌జిసి ఇంటర్వ్యూలు: 2018 జనవరిలో

వెబ్‌సైట్: www.ongcindia.com

ఎన్‌ఎఫ్‌ఎల్

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్(ఎన్‌ఎఫ్‌ఎల్)- **మేనేజ్‌మెంట్ ట్రైనీస్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 36**

విభాగాలవారీ ఖాళీలు: హెచ్‌ఆర్ 12, మార్కెటింగ్ 24

వయసు: ఆగస్టు 31 నాటికి 29 ఏళ్లు మించరాదు

అర్హత: 60 శాతం మార్కులతో (ఎంబిఏ/ పీజీ డిగ్రీ/ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ ఆర్)/ ఎమ్మెస్సీ(అగ్రికల్చర్)/ (ఎంబిఏ/ పీజీడిబిఎం) (మార్కెటింగ్/ అగ్రి బిజినెస్ మార్కెటింగ్ / ఇంటర్నేషనల్ మార్కెటింగ్ / రూరల్ మేనేజ్‌మెంట్) ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23న

పరీక్ష కేంద్రం: హైదరాబాద్ తదితర ప్రధాన నగరాలు

దరఖాస్తు ఫీజు: రూ.735(ఎస్సీ/ ఎస్టీ/ ఎక్స్ సర్వీస్‌మెన్/ దివ్యాంగులు/ డిపార్టుమెంటల్ అభ్యర్థులకు ఫీజు మినహాయింపు ఉంది)

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 6

వెబ్‌సైట్: www.nationalfertilizers.com

ప్రవేశాలు

ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (ఎన్‌ఎల్‌ఎస్‌ఐయు)- కింది **డిస్టెన్స్ ఎడ్యుకేషన్** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్) ప్రోగ్రామ్, ఏడాది పీజీ డిప్లొమా (హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంట లెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా/ కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా& సైబర్ ఫోరెన్సిక్) **అర్హత:** డిగ్రీ పూర్తిచేసి ఉండాలి

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nls.ac.in

'ఆంధ్రజ్యోతి' పరిశీలన

సాగు నీటి సంఘాలను విస్మరించారు

● ఏడేళ్లుగా ఎన్నికలకు నోచుకోని వైనం ● మంత్రి ప్రకటనతో చిగురిస్తున్న ఆశలు

కామారెడ్డి : ప్రభుత్వాలు సాగు నీటి సంఘాలను విస్మరించాయి. 2010 సంవత్సరం నుంచి ఈ ఎన్నికలు జరగకుండా ఆగాయి. రైతుల భాగస్వామ్యంతో కళకలాడాల్సిన చెరువు ఆయకట్టు సంఘాలను ప్రభుత్వాలు దాదాపు పక్కన బెట్టాయి. 1997లో అప్పటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం సాగు నీటి సంఘాలను ఏర్పాటు చేసింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగు నీటి సంఘాల ఎన్నికల్లో మార్పులు చేసింది. రోటేషన్ పద్దతిలో సాగు నీటి సంఘాల కార్యవర్గాలు పని చేసేలా చర్యలు తీసుకుంది. ప్రతీ రెండేళ్లకో సారి 1/3 వంతు టీసీ సభ్యులకు ఎన్నికలు నిర్వహించి రెండేళ్ల పదవి కాలం ముగిసే సభ్యులను మాజీలు చేయాలని అదేశాలు జారీ చేసింది. ఈ పద్దతిలో 2006, 2008 సంవత్సరంలో సాగు నీటి సంఘాలను ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం 2010 జనవరిలో నిర్వహించాల్సిన ఎన్నికలను వాయిదా వేసింది. ఇక అప్పటి నుంచి ఏడేళ్లుగా సాగు నీటి సంఘాలు ఎన్నికలకు నోచుకోలేకపోయాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం రైతు సంఘాల జోలికి వెల్లలేదు. మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పునరుద్దరణకు శ్రీకారం చుట్టినప్పటికి సాగు నీటి సంఘాల జోలికి వెళ్లలేదు. తాజాగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి త్వరలో సాగు నీటి రైతు సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో సాగు నీటి సంఘాల వ్యవహారం తెరపైకి వచ్చింది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో వంద ఎకరాలకు పై బడి ఆయకట్టు కలిగిన చెరువులు 720 వరకు ఉన్నాయి. వంద ఎకరాలకు లోబడి ఆయకట్టు కలిగిన చెరువులు ఐదువేలకు పైగా ఉన్నాయి. మొత్తంగా ఆరువేల చెరువులు ఉండగా వీటిలో కేవలం నోటిఫైడ్ చెరువుల కింద వంద ఎకరాలకు పైగా ఆయకట్టు కలిగిన చెరువులు భూములు కలిగిన రైతులను మాత్రమే సమాఖ్య పరిచి 720 ఆయకట్టు సంఘాలను ఏర్పాటు చేశారు. 720 సంఘాలకు తెలుగు దేశం పార్టీ హాయంలో మొత్తంగా ఎన్నికలు నిర్వహించడం 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 720 సంఘాల్లో కేవలం 286 సంఘాలకు మాత్రమే రోటేషన్ పద్దతిలో రెండు పర్యాయాలు ఎన్నికలు నిర్వహించింది. రాజకీయ వైరుద్యాలు కోర్టు వివాదాల కారణంగా కొన్ని సంఘాలకు ఈ రోజు వరకు ఎన్నికలు నిర్వహించ లేదు. చెరువుల సాగు నీటి సంఘాలకు నిబంధనలకు ప్రకారం ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఏటా విడుదలవుతున్న ఆయకట్టు అభివృద్ది నిధులు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. చెరువు ఆయకట్టు సంఘాలకు ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వాల ద్వారా మంజూరయ్యే అభివృద్ది నిధులను రైతుల భాగస్వామ్యంతో ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. ఎన్నికలు నిర్వహించక పోవడంతో చెరువుల పునరుద్దరణకు, ఇతర పనులకు మంజూరవుతున్న నిధులు టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. ఫలితంగా చెరువు ఆయకట్టు నిధులు ఎక్కడికక్కడ పెద్ద మొత్తంలో అక్రమాలకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తుంది. ఈ మూడు సంవత్సరాల్లో ఒక్క సారి కూడా సాగు నీటి సంఘాల ప్రస్తావన చేయలేదు. తొలిసారిగా వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల సచివాలయంలో విత్తనోత్పత్తి పై సమీక్ష నిర్వహిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు రైతు సంఘాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించడంతో మళ్లి రైతు సంఘాల మాట తెర పైకి రావడం గమనార్హం. రైతు సంఘాలు అంటే ఆయకట్టు రైతు సంఘాల లేక, గ్రామ రైతు సంఘాల ఎన్నికలో తెల్చలేదు.

సాగు నీటి సంఘాలు ఉంటేనే ప్రయోజనం..



ప్రభుత్వాలు సాగు నీటి సంఘాలను ఉంచితేనే ప్రయోజనం కలుగుతుంది. చెరువు ఆయకట్టు పునరుద్దరణ, ఇతర అభివృద్ధి పనులు పాలక వర్గం పర్యవేక్షణలో జరుగుతాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు రాయితిలు, వ్యవసాయ పని ముట్లు అందుతాయి. వ్యవసాయ శాఖ మంత్రి చేసిన ప్రకటనను ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో కార్యచరణలో పెట్టాలి. వెంటనే సాగు నీటి సంఘాల పాలక వర్గాలను ఏర్పాటు చేయాలి. - కరుణాకర్‌రెడ్డి, రైతు, దేమికలాన్

చెరువు మరమ్మతు పనులు సాగు నీటి సంఘాలకు ఇవ్వాలి..



చెరువు మరమ్మత్తు పనులను సాగు నీటి సంఘాలను ఏర్పాటు చేసి పనులు అప్పగించాలి. గతంలో చెరువుకు ఎలాంటి నిధులు వచ్చిన సాగు నీటి సంఘాల ద్వారానే పారదర్శకంగా మరమ్మతు పనులు చేయించే వారు. గత పది సంవత్సరాలుగా చెరువు ఆయకట్టు సంఘాలను పట్టించుకోవడం లేదు. ఎన్నికలు నిర్వహించకుండా నేరుగా చెరువులకు నిధులు మంజూరు చేస్తున్నారు. నాసిరకంగా కాంట్రాక్టర్లు పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. - మల్లారెడ్డి, రైతు, ఎర్రాపహాడ్

ప్రతిపక్షాలపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉంది

● రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బీర్కూర్ : తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని, ప్రతిపక్షాలపై ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. శనివారం ఆయన బీర్కూర్ శివారులోని తెలంగాణ తిరుమల దేవస్థానాన్ని సందర్శించి శ్రీవారిని దర్శించుకున్నారు. శ్రీవారికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శనివారం కావడంతో మంత్రి శ్రీవారిని దర్శించుకుని, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. అనంతరం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత పాలకుల వల్ల తెలంగాణ రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని తీవ్ర అన్యాయానికి గురి అయిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కెసీఆర్‌రాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఆయన చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలు ముఖ్యంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కెసీఆర్ తెలంగాణను సశ్యశామలం చేసేందుకోసం ఎన్నో ప్రణాళికలు రూపొందించారని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకోసం ముఖ్యమంత్రి కెసీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. లక్ష పై చిలుకు కోట్లు వెచ్చించి ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నారన్నారు. దీనికి తోడు రైతాంగ అభివృద్ధి కోసం నిరంతర విద్యుత్ అందిస్తున్నారని, అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారన్నారు.

కేసీఆర్‌కు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ అభివృద్ధి కోసం చేస్తున్న కృషిని గుర్తించి స్వామినాథన్ కమిటీ సిఎంకు అరుదైన గౌరవాన్ని ఇచ్చిందని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి కెసీఆర్‌కు అరుదైన గౌరవం దక్కడం రాష్ట్రానికి గొప్పతనం అన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంతరంశ్రమిస్తున్నారని ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు ప్రతిష్ఠాత్మకమైన అగ్రికల్చర్ లీడర్‌షిప్ - 2017 అవార్డు వరించిందని మంత్రి తెలిపారు.

ఈ అవార్డు కోసం సీఎం కేసీఆర్ పేరును ప్రఖ్యాత వ్యవసాయశాస్త్రవేత్త స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రతిపాదించినట్లు తెలిపా రు. ఈ మేరకు సెప్టెంబర్ 5న న్యూ ఢీల్లిలోని తాజ్‌పాలేస్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అవార్డును ప్రదానం చేయనున్నారన్నారు. అదేవిదంగా భారత ఆహార వ్యవసాయ మండలి అవార్డును అందజేయ నుందన్నారు. రైతాంగం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న కృషికి ఈ అవార్డు నిదర్శనం అని మంత్రివర్యులు తెలిపారు.

కాళేశ్వరం రిజర్వాయర్లకు పర్యావరణ పరిరక్షణ అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్ సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కామారెడ్డి : కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఏర్పాటయ్యే రిజర్వాయర్లకు పర్యావరణ పరిరక్షణ బృందం అనుమతులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యనారాయణ కాళేశ్వరం ప్రాజెక్టు పై ఈఈలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రజలకు చేకూరే లాభ నష్టాలపై ఈ నెల 23న దేవునిపల్లిలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించబడుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎన్ని గ్రామాలు ప్రయోజనం పొందుతాయో, ప్రభావిత గ్రామ ప్రజల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ గురించి తెలియజేయాలన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా గ్రామ ప్రజల అభిప్రాయాలను, సూచనలను, కోరికలను వీడియో రికార్డులను చేయాలని సూచించారు.

వినాయక చవితికి మట్టి విగ్రహాలను ఉచితంగా అందిస్తాం

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రజలకు గణేష్ ఉత్సవాల సందర్భంగా జిల్లాలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందిస్తామని కలెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 25న కలెక్టరేట్ నుంచి ఉచితంగా పంపిణీ చేయబడుతుందని తెలిపారు. మట్టి వినాయక విగ్రహాలు కావాల్సిన వారు ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు తీసుకొని కలెక్టర్ కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకొని మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పొందవచ్చని తెలిపారు.

సీనియర్ ఫొటో గ్రాఫర్లకు కలెక్టర్ సన్మానం

అంతర్జాతీయ ఫొటో గ్రాఫర్ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణ, మండల ఫొటో స్టూడియో, వీడియోగాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్ ఫోటో గ్రాఫర్లను జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఫొటో గ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా 12.8 మి.మీల వర్షపాతం నమోదు

కామారెడ్డి : కామారెడ్డి జిల్లాలో శనివారం ఓ మోస్తారుగా భారీ వర్షం కురిసింది. గత రెండు రోజులుగా మేఘావృతంగా ఉన్న వాతావరణంతో శుక్రవారం రాత్రి నుంచి శనివారం మద్యాహ్నం వరకు ముసురు వర్షం కురవగా సాయంత్రం వరకు ఓ మోస్తార్‌గా జిల్లా వ్యాప్తంగా బారీ వర్షం కురిసింది. శుక్రవారం నుంచి శనివారం వవరకు కామారెడ్డి జిల్లాలో 12.8 మి.మీల వర్షపాతం నమోదైంది. కామారెడ్డి పట్టణంతోపాటు బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్ లోని మండలాల్లో ఓమోస్తారు వర్షం కురిసింది.

లోతట్టు జలమయం..

కామారెడ్డిటౌన్ : కామారెడ్డిలో శనివారం భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరపిలేకుండా వర్షం కురవడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. బతుకమ్మకుంట, రుక్మిణికుంట, సిరిసిల్లారోడ్, రాజీవ్



కామారెడ్డి జిల్లా కేంద్రంలో వర్షం కురుస్తున్న దృశ్యం

నగర్, గాంధీనర్, ఇందిరానగర్, తదితర లోతట్టు ప్రాంతాలన్నీ జలమయ్యాయి. సిరిసిల్లా రోడ్డులో మురికి కాలువులు పూర్తిగా నిండి పొండిపోయి ఇండ్లలోకి మురికి నీరు చేరుకున్నాయి. దీంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇండ్లలో సామాగ్రి అంతా తడిసిముద్దయ్యాయి. మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్, పాత బస్టాండ్, ఎంపీడీవో, తహసీల్దార్, ఆర్డీవో తదితర ప్రభుత్వ కార్యాలయాలు జలమయమయ్యాయి.

వాగులో యువకుడి గల్లంతు

గాంధారి : కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలో లొంక తండా-గుజ్జుల్ తండాల మధ్య గల వాగులో శనివారం రాత్రి ఓ యువకుడు గల్లంతయ్యాడు. మండలంలోని లొంక తండాకు చెందిన దేవిసింగ్ శనివారం గాంధారిలో పనులు ముగించుకొని బైక్‌పై తిరిగి గ్రామానికి వెళ్తుండగా రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వాగు నీటిని దాటే క్రమంలో నీటి ఉధృతికి బైక్‌తో పాటు కొట్టుకు పోయాడు. విషయం తెలుసుకున్న తండావాసులు సమీపంలో గల గుజ్జుల్ ప్రాజెక్టులో గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన దేవిసింగ్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారని తండావాసులు తెలిపారు.